# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్








ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,235 | పేజీలు -12 | గురువారం -25 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,




## పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుంటే గట్టిగా బదులివ్వాలని మంత్రులకు సీఎం ఆదేశం

- పవన్ కు మద్దతుగా క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- నేరస్థులతో వైసీపీ రాజకీయాలు చేస్తోందని చంద్రబాబు విమర్శ
- జూలై 3న కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడి
- శాఖలకే పరిమితం కావొద్దు, అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచన
- 80కి పైగా అంశాలకు ఏపీ కేబినెట్ ఆమోదం

అమరావతి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా

### రూపాయి ప్రీమియం లేకుండా
# రూ.1.2 కోట్ల ఉచిత బీమా!
## ఉద్యోగులకు రేవంత్‌రెడ్డి బంపర్ గిఫ్ట్..

- ★ దాదాపు 10 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉచిత ప్రమాద బీమా పథకం
- ★ గురువారం మధ్యాహ్నం రవీంద్రభారతిలో 14 బ్యాంకులతో ఒప్పందం
- ★ అధికారికంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ★ ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.1.2 కోట్లు, విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.2 కోట్ల వరకు పరిహారం
- ★ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, తాత్కాలిక సిబ్బందికీ బీమా



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలలో ఆర్థిక భద్రతను పెంపొందించే దిశగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మరో అద్భుతమైన సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టింది. లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉద్దేశించిన సమగ్ర ఉచిత ప్రమాద బీమా పథకాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మిగతా 2 లో



## రెండు నెలల్లో సమగ్రాభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి

- పల్లెల స్వయం సమృద్ధే లక్ష్యం
- ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు చేరాలి
- గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు కలిపి ఉమ్మడి ప్రణాళిక రూపొందించుకోవాలి
- 'గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌శాఖల పరిధిలో సుమారు 1.35 లక్షల మంది సిబ్బంది పనిచేస్తున్నా.. ఏటా రూ.34 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చవుతున్నా గ్రామాల రూపురేఖలు ఆశించినస్థాయిలో మారకపోవడం ఆందోళనకరం


### హర్మూజ్ జలసంధిలో రికార్డు స్థాయిలో
## ఆయిల్ రవాణా ట్రంప్ ప్రకటన



- హర్మూజ్ జలసంధిలో ఒక్కరోజే 19 మిలియన్ బ్యారెళ్ల ఆయిల్ రవాణా
- ఇరాన్‌తో ఒప్పందం వల్లే ఇది సాధ్యమైందని ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్
- ఈ పరిణామంతో ప్రపంచవ్యాప్తంగా తగ్గుముఖం పడుతున్న చమురు ధరలు

### తెలుగు రాష్ట్రాల్లో ఈ నెలాఖరు వరకు
## విస్తారంగా భారీ వర్షాలు

- 30వ తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తరు, భారీ వర్షాలు
- తెలంగాణలో 5 డిగ్రీల వరకు తగ్గనున్న ఉష్ణోగ్రతలు
- కోస్తాంధ్రలో, 28-30 మధ్య దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు
- తెలంగాణలోని 8 జిల్లాలకు ఎల్లో అలెర్ట్




హైదరాబాద్: ఎండలు, ఉక్కపోతలతో ఇబ్బంది పడుతున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు భారత వాతావరణ శాఖ మిగతా 2 లో

### కిరాణ కొట్టు నుంచి డేటా సెంటర్ వరకు..
## సింగిల్ పోర్టల్‌తో అనుమతులు

### 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రుల బృందం సమావేశంలో మంత్రి లోకేశ్



ప్రతినెలా ప్రధాన ప్రాజెక్టుల భూమిపూజ, ప్రారంభోత్సవాలు జరగాలి

అమరావతి: కిరాణ కొట్టు నుంచి డేటా సెంటర్ వరకు సింగిల్ పోర్టల్ ద్వారా అనుమతులు మంజూరు చేసే విధానాన్ని రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటీ

# ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని పెంచాలి

### కేంద్రం తక్కువ లక్ష్యాలతో రాష్ట్రంపై రూ.16,446 కోట్ల అదనపు భారం

- కేంద్ర మంత్రి ప్రల్హాద్ జోషికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్, తుమ్మల వినతి
- సీఎంఆర్ సరఫరా గడువును పొడిగించాలని కోరుతూ లేఖ
- రైతుల నుంచి ప్రతి గింజనూ ఎంఎస్‌పీకే కొంటాం: ఉత్తమ్



న్యూఢిల్లీ: రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి వస్తున్న నేపథ్యంలో మిగతా 2 లో

### రాష్ట్రపతి చేతుల మీదుగా 'పద్మశ్రీ' అందుకున్న రోహిత్ శర్మ

రాష్ట్రపతి భవన్‌లో అవార్డు ప్రదానం


క్రికెట్‌కు చేసిన విశేష సేవలకు గానూ ఈ గౌరవం



భార్య రితికా సజ్దేతో కలిసి హాజరైన రోహిత్ శర్మ

### దేశ రాజధాని ఢిల్లీని ముంచెత్తిన దుమ్ము తుపాను

గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు



పలు ప్రాంతాలకు ఐఎండీ ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ

ఎండవేడి నుంచి ప్రజలకు తాత్కాలిక ఉపశమనం



### సాక్ష్యాలే మాయమవుతుంటే నిజం ఎలా బయటపడుతుంది?

- ఏపీలో హాట్ టాపిక్‌గా మారిన సాయికృష్ణ అదృశ్యం కేసు
- కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సీసీటీవీ ఫుటేజ్ మాయం
- సాయికృష్ణ అదృశ్యంపై మొదటి నుంచి అనుమానాలు ఉన్నాయన్న రోజా

# ఉద్యోగులపై వరాల జల్లు..
# భారీ పెట్టుబడులకు ఆమోదం

## రూ.39,355 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

- ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు..
- రాష్ట్రంలో 34,610 మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్
- అమరావతి పనుల వేగవంతం.. మౌలిక వసతులకు టెండర్లకు ఆమోదం
- కొందరు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం.. పీఎస్‌యూల్లో రిటైర్మెంట్ వయసు 62కి పెంపు
- మచిలీపట్నం, రామయ్యపట్నం పోర్టుల పరిధుల క్రమబద్ధీకరణ, పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మిగతా 2 లో



### శేరిలింగంపల్లిని రూ. 9,500 కోట్లతో అభివృద్ధి చేశాం..
## మెట్రో పేరుతో డ్రామాలు

- సీఎం రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డిపై కేటీఆర్ ధ్వజం
- సంస్థకు ఉన్నరూ. 30 వేల కోట్ల మెట్రో ఆస్తులపై సీఎం కన్ను
- ప్రతి మహిళకు రేవంత్ రూ. లక్షన్నర ఇస్తే రాజకీయాలు వీడుతానని వ్యాఖ్య

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హైదరాబాద్ మెట్రో విషయంలో డ్రామాలు ఆడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్

## గిరిజన కుటుంబాలకు కార్మిక బీమా



నిర్మల్ జిల్లా జూన్ 24 (లోకల్ గైడ్ ) ఖానాపూర్ : ఖానాపూర్ మండల మారుమూల గ్రామాలైన కుసుంపూర్, కోలం గూడా, దేవునిగూడా గ్రామాలకు చెందిన గిరిజనులకు మంగళవారం రోజున ముఖ్యమంత్రి కార్మిక భీమా పాలసీలను నిర్మల్ జిల్లా కేంద్రంలోని తిరుమల నర్సింగ్ నిర్వాహకులు డాక్టర్ రమేష్ రెడ్డి అందజే శారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. ఈ భీమా నిరుపేద కుటుంబా లకు ఆపద సమయంలో ఎంతో ఆసరాగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరికీ భీమా ఉండం ఎంతో అవసరమని, అనారోగ్య బారిన పడిన ప్పుడు ఈ భీమా ఎంతో ఉపయోగపడుతుం దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుఉం పూర్ సర్పంచ్ ఆత్రం అర్జున్, బీర్నంది సర్పంచ్ నవీన్ యాదవ్, పాత ఎల్లాపూర్ సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## పాలెం టి.ఎస్.ఎం హై స్కూల్‌కు నూతన హెడ్మాస్టర్, కరస్పాండెంట్ ఎన్నిక




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామ నిర్మాత స్వర్గీయ శ్రీ సుబ్బయ్య వర్ధంతి సందర్భంగా ఆయన స్థాపించిన ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలతో అలంకరించిమౌనం పాటించారు అనంతరం పాలెం గ్రామంలోని టి ఎస్ ఎం హై స్కూల్‌కు నూతనంగా హెడ్మాస్టర్‌గా శ్రీ ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు కరస్పాండెంట్‌గా శ్రీ ప్రకాష్ బాపూజీ ఎన్నిక కావడం పట్ల గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.నూతనంగా ఎన్నికైన ఈ ఇద్దరు విద్యాభివృద్ధికి కట్టుబడి పాఠశాల పురోగతికి విశేష కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి నాయకత్వంలో పాఠశాలలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి కొత్త నడవడిక వస్తుందని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీ ప్రకాష్ బాపూజీ మాట్లాడుతూ మాపై పెట్టిన బాధ్యతను తప్పకుండా మార్పుకు పునాదిగా చూపిస్తామని విద్యార్థుల ఉన్నతికి మా వంతు కృషి చేస్తామని విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు అనంతరం కరస్పండెంట్ ప్రకాష్ కి మరియు హెడ్మాస్టర్ శ్రీ ప్రవీణ్ కుమార్ రెడ్డికి గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొమురవెల్లి అంతర్‌జిల్లా దొంగల ముఠా గుట్టురట్టు -- ముగ్గురు అరెస్ట్, రూ.7 లక్షల సొత్తు స్వాధీనం

### బంగారం, వెండి ఆభరణాలు, ల్యాప్‌టాప??, మొబైళ్లు, రెండు వాహనాలు స్వాధీనం -- పోలీసుల ప్రతిభను కమిషనర్ అభినందన



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 24: కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి చోరీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించి అంతర్‌జిల్లా దొంగల ముఠాకు చెందిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.7 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లు, రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.సార్ల సురేష్ (39) తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేయగా, మే 30న కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.తేదీ 23 జూన్ 2026న వేచరేణి గ్రామ శివారులోని గుర్జకుంట కమాన్ వద్ద ఎస్ఐ టి. మహేష్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో దొంగరి రాజు (31), పొట్ట ప్రవీణ్ (29), బొద్దుల శ్రీనాథ్ (28)లు మెదక్ జిల్లా కుల్చారం, నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి, కొమురవెల్లి ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు అంగీకరించారు.నిందితులు కుల్చారంలో మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడు, మొబైల్ ఫోన్‌ను అపహరించడంతో పాటు జక్రాన్‌పల్లిలోని మొబైల్ షాపులో హెచ్‌పీ ల్యాప్‌టాప్, సీసీటీవీ మానిటర్‌ను దొంగిలించినట్లు వెల్లడైంది. కొమురవెల్లిలో తాళం వేసిన ఇంటిలో చోరీ చేసి బంగారం, వెండి ఆభరణాలు, నగదు అపహరించినట్లు పోలీసులు తెలిపారు.నిందితుల వద్ద నుంచి హెచ్‌పీ ల్యాప్‌టాప్, సీసీటీవీ మానిటర్, మూడు మొబైల్ ఫోన్లు, మూడు తులాల బంగారు గొలుసు, ఏడు గ్రాముల బంగారు ఆభరణాలు, ఎనిమిది తులాల వెండి పట్టగొలుసులు, వెండి కుంకుమ భరణి, వెండి ఉగ్గు గిన్నెతో పాటు నేరాలకు ఉపయోగించిన పల్సర్ ఎన్ఎస్ 200 మోటార్‌సైకిల్, యాక్టివా స్కూటీని స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన చెర్యాల సీఐ బి. రమేష్, కొమురవెల్లి ఎస్ఐ టి. మహేష్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఎస్ఐ తిరుపతి రెడ్డి మరియు పోలీసు సిబ్బందిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు.ప్రజలు తమ ఇళ్లు, కాలనీలు, వ్యాపార సముదాయాల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.c

## పొన్నాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో టీకాల కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా

### వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.హెచ్. ధనరాజ్

### వ్యాధి నిరోధక టీకాల అమలుపై అధికారులకు పలు సూచనలు



లోకల్ గైడ్ సిద్దిపేట జూన్ 24:పొన్నాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పనితీరును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.హెచ్. ధనరాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా టీకాల నిర్వహణ, లబ్ధిదారుల నమోదు, టీకాల నిల్వ విధానం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఆయన సమీక్షించారు.అర్హులైన ప్రతి చిన్నారికి, గర్భిణులకు సకాలంలో టీకాలు అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. టీకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, ఒక్క లబ్ధిదారుడు కూడా మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో అందుతున్న వైద్య సేవలను పరిశీలించిన డీఎంహెచ్‌వో, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి..

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### రానున్న 30 రోజుల్లో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల సేకరణ

### బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలి

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కీలక సూచనలు చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, జూన్- 24:లోకల్ గైడ్ :స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో రానున్న 30 రోజులలో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో టామ్ టామ్ నిర్వహించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండి తమ వివరాలను సక్రమంగా అందించాలని కోరారు.అన్‌మ్యాప్డ్ ఓటర్లు నిర్దేశించిన 11 ధృవ పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన ఎక్కువ శాతం అనామలీలను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలిపారు. అవసరమైన పత్రాలు సమర్పించిన వారికి తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిష్కారం చేయనున్నట్లు అన్నారు. రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) వివరాలను వెంటనే అందజేయాలని సూచించారు. ప్రతి అర్హమైన ఓటరు ఓటు హక్కు కొనసాగేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ప్రతి బీఎల్ఏ తమ రాజకీయ పార్టీ జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగి ఉండాలని స్పష్టం చేశారు.ముసాయిదా ఓటరు జాబితాలో ఎవరి పేరు లేకపోయినా తప్పనిసరిగా అభ్యంతరం నమోదు చేయాలని, అభ్యంతరం నమోదు చేయకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమం కోసం జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి సమస్యలు, సందేహాలను వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన చోట్ల బీఎల్‌వోలకు సహాయక సిబ్బందిని కూడా నియమించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి అన్సారీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, బి. జసవంత్, లింగనబోయిన సతీష్ బాబు, మంకన రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నర్సింహారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు ఎస్. నవీన్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంజనాపురం గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

### ఆయిల్ పామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం

### లాభదాయక పంటల వైపు రైతులు మళ్లాలి ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలి

### ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ద్వారా జిల్లా రైతాంగానికి మేలు జరుగుతుంది

### అంజనాపురంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, జూన్- 24:లోకల్ గైడ్ :జిల్లాలో రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగా అంజనాపురంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.బుధవారం వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ నిర్మాణం, మౌళిక వసతులు, నిర్మాణ పనులు, యంత్రాల ఏర్పాట్లపై సంబంధిత ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విశేష అనుభవం కలిగిన గోద్రెజ్ సంస్థ ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం రైతాంగానికి ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఫ్యాక్టరీతో పాటు ఆధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారని తెలిపారు. దీంతో రైతులు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన సాంకేతిక అంశాలు, సందేహాలు, సమస్యలకు నిపుణుల సలహాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల్లో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, ఎండల తీవ్రత వంటి సవాళ్లను తట్టుకుని నిలబడగలిగే పంటల్లో ఆయిల్ పామ్ ముఖ్యమైందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ తోటలలో ప్రారంభ మూడు సంవత్సరాల వరకు మిర్చి, మొక్కజొన్న, వరి వంటి అంతర పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు.సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్‌లో స్థిరమైన డిమాండ్ కలిగిన లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. తక్కువ నిర్వహణ ఖర్చుతో దీర్ఘకాలికంగా మంచి ఆదాయం అందించే పంటగా ఆయిల్ పామ్ నిలుస్తోందని, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందని తెలిపారు.గోద్రెజ్ ఫ్యాక్టరీ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే రైతులు పండించిన ఆయిల్ పామ్ గెలలను సమీపంలోనే విక్రయించే అవకాశం లభిస్తుందని, రవాణా వ్యయాలు తగ్గడంతో పాటు రైతులకు మరింత లాభం చేకూరుతుందని చెప్పారు. ఫ్యాక్టరీ వద్దకు అవసరమైన రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్, ఇతర మౌళిక సదుపాయాలు సకాలంలో అందుబాటులోకి వచ్చేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుందని తెలిపారు.గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ జిల్లాలో వ్యవసాయ ఆధారిత పారిశ్రామికాభివృద్ధికి నాంది పలుకుతుందని, జిల్లా రైతాంగానికి ఉపాధి, ఆదాయ వృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా జిల్లా పరిపాలన తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ప్రాజెక్ట్ డీజీఎం, గ్రామ సర్పంచ్, సంబంధిత శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాక బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

### అమర్‌నాథ్ యాత్రికులకు నిత్యావసర అన్నదాన సరుకుల పంపిణీ ప్రారంభం



దుబ్బాక, జూన్ 24: దుబ్బాక బాలాజీ దేవాలయం ఆధ్వర్యంలో అమర్‌నాథ్ యాత్రికులకు అందించనున్న నిత్యావసర అన్నదాన సరుకులను దుబ్బాక పట్టణం నుంచి బుధవారం ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం ఆయన దుబ్బాక బాలాజీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని భోజన తాంబూలాలను స్వీకరించారు. స్వామివారి కృపాకటాక్షాలు సమస్త లోకంపై, ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెరుకు విజయరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కొంగారి రవి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, 14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్, 18వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఆలేటి సరోజన, అనంతుల శ్రీనివాస్, మచ్చ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్ర రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## వేస్ట్ డీకంపోజర్‌తో అధిక లాభాలు -- తక్కువ ఖర్చుతో భూసారం, దిగుబడులు పెంపు

### ఎల్లారెడ్డిపేటలో రైతులకు వేస్ట్ డీకంపోజర్ ద్రావణం పంపిణీ



లోకల్ గైడ్ తొగుట జూన్ 24:ఎల్లారెడ్డిపేటలో తక్కువ ఖర్చుతో భూసారాన్ని పెంచుతూ అధిక దిగుబడులు సాధించేందుకు వేస్ట్ డీకంపోజర్ ఎంతో ఉపయోగపడుతుందని మండల వ్యవసాయ అధికారి మోహన్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట గ్రామంలో వేస్ట్ డీకంపోజర్ కల్చర్ ద్రావణం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ రమేష్ సహకారంతో వేస్ట్ డీకంపోజర్ కల్చర్‌ను అభివృద్ధి చేసి సీసాల్లో నింపి రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ ద్రావణం పంట వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మార్చడమే కాకుండా భూమిలో సూక్ష్మజీవుల సంఖ్యను పెంచి భూసారాన్ని మెరుగుపరుస్తుందని చెప్పారు.పంటలకు వచ్చే శిలీంధ్ర తెగుళ్లు, వేరు కుళ్లు వంటి సమస్యలను అరికట్టడంలో ఇది సమర్థవంతంగా పనిచేస్తుందని, విత్తనాలను నాటే ముందు ఈ ద్రావణంలో నానబెట్టడం వల్ల మొలకెత్తే శాతం పెరుగుతుందని వివరించారు.రైతులు తమ వద్ద ఉన్న ఒక లీటర్ వేస్ట్ డీకంపోజర్ ద్రావణాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి, రెండు కిలోల బెల్లపు మడ్డిని జతచేసి ఉదయం, సాయంత్రం కలియదిప్పితే ఐదు నుంచి ఆరు రోజుల్లో కొత్త ద్రావణం సిద్ధమవుతుందని తెలిపారు. తయారైన ద్రావణానికి పుల్లటి వాసన వస్తుందని, ఒకసారి తయారైన ద్రావణంలో ఐదు లీటర్లను తోడుగా ఉపయోగిస్తూ మళ్లీ మళ్లీ అభివృద్ధి చేసుకోవచ్చన్నారు.ఎకరానికి 200 లీటర్ల చొప్పున ఆరు రోజుల వ్యవధిలో నాలుగు సార్లు ఈ ద్రావణాన్ని ఉపయోగిస్తే భూమిలో సేంద్రీయ కర్బన శాతం పెరిగి, శిలీంధ్ర తెగుళ్లు, నులిపురుగుల సమస్యలు తగ్గుతాయని తెలిపారు. దీని ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్ గౌస్, వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జునతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.


## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు: మంత్రి జూపల్లి

ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ వేడుకలో మంత్రి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి, జూన్ 24: అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లి, చెన్నపురావుపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తొలి విడతలో రూ. 22,500 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్లు కేటాయించినట్లు తెలిపారు. రెండవ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, నియోజకవర్గానికి 2 వేల ఇండ్ల చొప్పున మంజూరు చేసినట్లు చెప్పారు. కులం, మతం, వర్గం, రాజకీయ అనుబంధం చూడకుండా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తున్నామని చెప్పారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. ఇండ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం దశలవారీగా బిల్లులు చెల్లిస్తూ నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు శాశ్వత గృహ భద్రత కల్పిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

## మానసిక వికాస లోపాలున్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం : సైకాలజిస్ట్ డాక్టర్ ఇఖ్రా అలీ




హైదరాబాద్, జూన్ 24: చిన్నారుల్లో పెరుగుతున్న మానసిక, ప్రవర్తనా సమస్యలను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులను సంప్రదించాలని ప్రముఖ చైల్డ్ సైకాలజిస్ట్ డాక్టర్ ఇఖ్రా అలీ సూచించారు. హైదరాబాద్ మలక్‌పేట్‌లోని డాన్ హైస్కూల్‌లో తల్లిదండ్రుల కోసం బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సులో



ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇఖ్రా అలీ మాట్లాడుతూ, పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచడమే కాకుండా తల్లిదండ్రులు కూడా వాటి వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. పిల్లలతో ఎక్కువ సమయం గడుపుతూ, వారి భావోద్వేగాలను అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని చెప్పారు. ప్రేమ, ఆప్యాయతలతో కూడిన స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడం ద్వారా పిల్లల్లో ఉన్న భయం, సంకోచం, మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చని వివరించారు. ఆటిజం అనేది మెదడు, నాడీ వ్యవస్థ వికాసాన్ని ప్రభావితం చేసే పరిస్థితి అని వివరించారు. ఆటిజంతో బాధపడే పిల్లలకు సామాజిక సంబంధాలు, సంభాషణ, ఇతరుల భావోద్వేగాలను అర్థం చేసుకోవడం, తమ భావాలను వ్యక్తపరచడంలో ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. దీనిని ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ (ఏఎస్‌డీ)గా పిలుస్తారని ఆమె పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో పిల్లల్లో మానసిక సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని, అలాంటి పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం అత్యంత ముఖ్యమని చెప్పారు. పిల్లల ప్రవర్తనలో అసాధారణ మార్పులు గమనించిన వెంటనే తల్లిదండ్రులు మానసిక వైద్యులను సంప్రదించి సరైన చికిత్స అందించాలని సూచించారు. డాన్ హైస్కూల్ డైరెక్టర్ ఫజ్లుర్ రెహ్మాన్ ఖుర్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 4టీవీ న్యూస్ బ్రాడ్‌కాస్టర్ షజిఉల్లా ఫిరాసత్, ప్రముఖ కాలిగ్రాఫర్ ఘౌస్ అర్సలాన్, మహ్మద్ హిసాముద్దీన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం పదిలం; వచ్చేది మళ్లీ గులాబీ రాజ్యమే: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



(లోకల్ గైడ్' సత్తుపల్లి)ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు విచ్చేసిన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు (కేటీఆర్) ఖమ్మం జిల్లా ప్రజల తరఫున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాత, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) నాయకత్వంలోనే తెలంగాణ సమాజానికి శ్రీరామరక్ష అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. కేసీఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి, చావు నోట్లోకి వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, ఆయన కష్టం వల్లే నేడు తెలంగాణ సస్యశ్యామలమైందని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో జరిగిన అద్భుత ప్రగతి అంతా కేసీఆర్ దూరదృష్టి వల్లే సాధ్యమైందని ఆయన అన్నారు. రాబోయే తరాల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే ఇలాంటి ఉత్తమ నాయకుడిని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గతంలో ప్రజలు చేసిన చిన్న పొరపాటును సరిదిద్దుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అప్పుడే తీవ్ర వ్యతిరేకత మొదలైందని పువ్వాడ అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఐదేళ్ల కాలపరిమితిలో ఇప్పటికే రెండున్నర సంవత్సరాలు గడిచిపోయాయి. మిగిలిన కాలం కూడా త్వరలోనే ముగుస్తుంది. రాబోయే రెండేళ్లలో (2027, 2028 సంవత్సరాలు) ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పతనం కావడం ఖాయం అని ఆయన జోస్యం చెప్పారు. అప్పటివరకు ప్రజలు ఓపిక పట్టాలని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించి, ఖమ్మం కోటపై మళ్లీ గులాబీ జెండాను ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నో పార్టీలకు అవకాశమిచ్చిన ఖమ్మం జిల్లా ప్రజలు, ఈసారి జిల్లాకు ఎంతో చేసిన కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ మద్దతుగా నిలవాలని, సత్తుపల్లి నియోజకవర్గంలో గులాబీ జెండాను రెపరెపలాడించాలని ఆయన కోరారు.

## ఖమ్మం నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన నేషనల్ మార్ట్ సూపర్ మార్కెట్ ను



(లోకల్ గైడ్ ' ఖమ్మం) ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఎంపీ శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి సుడా చైర్మన్ శ్రీ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ గిడ్డంగుల సంస్థ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు , డీసీసీ అధ్యక్షుడు శ్రీ నూతి సత్యనారాయణ , ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఖమ్మం నగరంలో కొత్త వ్యాపార, ఉపాధి అవకాశాలను సృష్టించే ఇటువంటి సంస్థల ఏర్పాటు స్థానిక ఆర్థికాభివృద్ధికి మరింత ఊతమిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సొంతింటి కల సాకారం చేస్తున్న ప్రజాపాలన ప్రభుత్వం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్రంలో బెల్లంపల్లి నియోజకవర్గంలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి శాశ్వత ఇల్లు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. నెన్నెల మండలం మైలారం గ్రామపంచాయతీ కొమ్ము రాజక్క,జంపం లక్ష్మి,నూతన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,మండల అధ్యక్షుడు గట్టు మల్లేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురునాథం మల్లగౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బెల్లంపల్లి ఎమ్మెల్యే లు ఇల్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ పథకాన్ని పగడ్బందీగా అమలు చేస్తు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నూరి శంకర్,గోలెటి సంధ్య,సింగతి తిరుపతి,కొమ్ము రాజన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గం రవి,ఓబిసి కో చైర్మన్ బండి లక్ష్మణ్,యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి పోలీస్ స్టేషన్ ఖమ్మం..




(లోకల్ గైడ్' ఖమ్మం)డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు కుటుంబ భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని కూసుమంచి సిఐ సంజీవ్, తాసిల్దార్ సైదులు అన్నారు. కూసుమంచి మండలం పాలేరు జవహర్ నవోదయ విద్యాలయం ఆవరణంలో కూసుమంచి పోలీసుల ఆధ్వర్యంలో



యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాంటీ డ్రగ్స్‌పై రూపొందించిన వీడియో ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ .. మాదక ద్రవ్యాల విక్రయం, వినియోగంపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం



(లోకల్ గైడ్: వైరా)సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గిద్దంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కామెంట్స్ జూన్ 30వ తేదీన చింతకాని మండలం జగన్నాధపురం లో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తాం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు ఆనాడు ప్రధానులు జవహర్లాల్ నెహ్రూ ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్ల తో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాల లోనే కృంగిపోయింది కెసిఆర్ చేసిన అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తుంది కెసిఆర్ చేసిన అప్పులకు ఇప్పటివరకు 76 వేల కోట్ల రూపాయలు అప్పు చెల్లించాం తండ్రి కొడుకు అల్లుడు కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారు ప్రజలు నమ్మవద్దు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చాం కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్న ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య భీమా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించాం రైతు రుణమాఫీ రైతు భరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించాం మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించాం కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన సర్ ప్రోగ్రాం ప్రమాదకరమైంది బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించాలి ఓటు హక్కు ఎంతో విలువైనది పోలింగ్ సిబ్బంది కి సమగ్రమైన సమాచారం అందించాలి జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురం లో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

## మంత్రి గారి క్యాంప్ కార్యాలయం ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి




(లోకల్ గైడ్' ఖమ్మం) ఈనెల 30వ తారీఖున చింతకాని మండలం మాట్పేపల్లి గ్రామంలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగర్లదీపక్ చౌదరి పిలుపునిచ్చారు ఈరోజు తుమ్మలగారి క్యాంపు కార్యాలయంలో లిఖమ్మం జిల్లా అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశం లో జన సమీకరణ సమన్వయకర్త మాజీ ఎశ్రీఎ బాలసాని లక్ష్మీ నారాయణ, మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న రైతు ఆశీర్వాద సభలో 9 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా విడుదల చేయనున్నారని, స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరావు గారి జిల్లా నుండి రైతాంగానికి రైతు భరోసా నిధులు మంజూరు చేయడం మనందరికీ గర్వకారణం అని అన్నారు., రైతుని రాజుని చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వానికి రైతుల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉంటుందని ఇటువంటి రైతు ఆశీర్వాద సభను మన జిల్లాలో ఏర్పాటు చేస్తున్నందున గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశానుసారం మన నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని తద్వారా సభను విజయవంతం చేయాలని కోరారు ఖమ్మం జిల్లా అంటేనే కాంగ్రెస్ పార్టీ కి కంచుకోట అని సభను విజయవంతం చేయడం ద్వారా దానిని మరోసారి మనం నిరూపించుకోవాలని అన్నారు. ఈ యొక్క సభ విజయవంతం చేయడం కొరకు ముఖ్యులకు బాధ్యతలు అప్పజెప్పి కమిటీలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల అధ్యక్షుడు దేవ్ సింగ్,నావీజ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ దిరిసాల చిన వెంకటేశ్వర్లు. మాజీ మేయర్ పునుగొల్లు నీరజ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గౌస్ పాషా. మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తైక్వాండో క్రీడాలో బంగారు పతకాలతో మెరిసిన వినోద్ కుమార్ రెడ్డి .

క్రీడాకారున్ని శాలువాలతో సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే ..




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జూన్ 24 : తైక్వాండో క్రీడాలో అత్యంత ప్రతిభ చాటిన సానే వినోద్ కుమార్ రెడ్డిని బుధవారం హైదరాబాద్ మాదాపూర్ లోని తన కార్యాలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారట?డ్డి శాలువా కప్పి అభినందించారు . తైక్వాండ్ క్రీడాకారుడు వినోద్ కుమార్ రెడ్డి వనపర్తి మాజీ ఎంపీ కిచ్చారెడ్డి తనయుడు. ఇతను చిన్నప్పటి నుంచి తైక్వాండ్ క్రీడాలో ప్రతిభ చాటుతున్నారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. సానే వినోద్ కుమార్ రెడ్డి దేశానికే గర్వకారణమని ఆయన కొనియాడారు. ఇటీవల బ్యాంకాక్ లో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో క్రీడా పోటీల్లో వనపర్తి జిల్లాకు చెందిన సానె వినోద్ కుమార్ రెడ్డి 2 బంగారు పతకాలు, 1 కాస్యం పతకం సాధించి దేశానికే గర్వకారణంగా నిలిచారన్నారు . సానే వినోద్ కుమార్ రెడ్డి ఈ పతకాలు సాధించడం ద్వారా దేశానికే కాక వనపర్తి జిల్లా, మండలం గ్రామానికి సైతం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. విద్యార్థులు, యువకులు ఉన్నత చదువులతో పాటు క్రీడలపై దృష్టిసారిస్తే ఉన్నత స్థాయి గుర్తింపును పొందవచ్చునని ఆయన సూచించారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని మాదాపూర్ లో గల తన కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారట?డ్డి క్రీడాకారుడు సానే వినోద్ కుమార్ రెడ్డి ని శాలువాలతో సత్కరించి అభినందించారు. భవిష్యత్ అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, వనపర్తి జిల్లాకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రభుత్వ అభివృద్ధి నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు విద్యారంగాన్ని బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారాలపై ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండలం పుప్పల్ వాని పేట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ సర్వే అవగాహన సదస్సుకు ఎ డి ఎస్ ఎల్ ఆర్ శ్రీనివాస్,మండల తహసిల్దార్ శ్రీనివాస్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరిచూసి పరిష్కరించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సర్వే చేపట్టి ఆయా బ్లాక్ లకు పన్ను విధించనున్నట్లు తెలిపారు. భూ సర్వే సమర్ధవంతంగా చేపడతామని,ఒకసారి తప్పు జరిగితే సవరించడానికి సమయం పడుతుందని తెలిపారు. పట్టాదారులు తమ భూములకు సంబంధించి హద్దులను సమగ్రంగా చేసుకోవాలని,రికార్డుల ప్రకారం చర్యలు తీసుకుంటామని, ఈ క్రమంలో మోకా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు సరైన పత్రాలతో సర్వేలో పాల్గొనాలని,అర్హులైన వారికి మాత్రమే సర్వే ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో బోగస్ ఉన్న వాటిని రద్దు చేస్తామని,వివాదాలలో ఉన్న భూములను న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే సమగ్రంగా జరిగినట్లయితే భవిష్యత్తులో భూమి వివాదాలకు అవకాశం లేకుండా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ముందుగా మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులు,సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి విధులలో సమయపాలన పాటించాలని సూచించారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని కోనంపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రం,మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి అధికారులు,ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని,విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించనున్నామని,ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల,అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

## పెద్దనపల్లి గ్రామ సర్పంచ్ కు సన్మానం



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి నియోజకవర్గం పెద్దనపల్లి గ్రామ సర్పంచ్ కల్వల శరత్ కుమార్ ను బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన ఆయనను అకాడమీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. స్వతాహగాక్రీడా అభిమాని అయిన గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని అకాడమీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో క్రీడాకారులకు మంచి శిక్షణ ఇస్తున్నారని వీరి శిక్షణను ఉపయోగించుకొని క్రికెట్ క్రీడాకారులు జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. అకాడమీకి తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో అకాడమీ వ్యవస్థాపకులు అల్లం వెంకటేశ్వర్లు,సభ్యులు గౌతం కుమార్,జాడి శేఖర్,జనగామ రాజు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

గురువారం -25- జూన్ - 2026

## తెలంగాణా గజిటెడ్ అధికారుల కమిటి సమావేశము



లోకల్ గైడ్, తెలంగాణ వికారాబాద్ జిల్లా జూన్ 24 :వికారాబాద్ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు హాలు బుధవారం నందు ఘనంగా నిర్వహించడం జరిగిందని టి జి ఓ సెక్రటరీ మహమ్మద్ సత్తార్ తెలిపారు.సమావేశంలో సంస్థ బలోపేతం, సభ్యుల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలు, అలాగే భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.సంస్థ అభివృద్ధికి సభ్యులందరూ సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వానికి సంబంధించిన ఉద్యోగులు మరియు సభ్యుల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అలాగే రాబోయే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సభ్యుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు సంస్థ ప్రతిష్ఠను మరింత పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న సభ్యులు పలు సూచనలు చేయగా, వాటిని అమలు చేయడానికి కమిటీ అంగీకారం తెలిపింది.సమావేశంలో జిల్లా టి జి ఓ కమిటి సభ్యులు డాక్టర్ ఆనంద్,కమలాకర్ రెడ్డి,కమల, ఉమా మహేశ్వర్, నేమత్ హాలి, సుశీల్, గజిటెడ్ అధికారులు డి పి ఆర్ ఓ చిన్నమ్మ పాల్గొన్నారు.

## కేంద్రంలో విద్యా వ్యవస్థ విధ్వంసం ...రాష్ట్రంలో వికాసం

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కె.ప్రశాంత్ రెడ్డి




నారాయణపేట జూన్ 24:లోకల్ గైడ్, :దేశంలో ప్రస్తుతం అమలవుతున్న విద్యా వ్యవస్థ విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వ్యవస్థగా కాకుండా, వారిని తిరస్కరించే “రిజెక్షన్ సిస్టమ్”గా మారిపోయిందని కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కె. ప్రశాంత్ రెడ్డి అన్నారు.బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు దేశవ్యాప్తంగా విద్యార్థులు,యువత, తల్లిదండ్రులతో నిర్వహిస్తున్న సంభాషణల ద్వారా విద్యా వ్యవస్థలో సమూల మార్పుల అవసరాన్ని ప్రస్తావిస్తున్నారని తెలిపారు.వంద మందిలో ఒక్కరికి మాత్రమే అవకాశం దక్కి, మిగిలిన 99 మందిని విఫలమైన వారిగా చూడటం సరైన విధానం కాదన్నారు. ప్రతి విద్యార్థికి తన కలలు, ప్రతిభ, ఆసక్తికి అనుగుణంగా అవకాశాలు లభించేలా విద్యా వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అయితే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజాపాలన ప్రభుత్వం విద్యా రంగంలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. కులం, మతం, ఆర్థిక అసమానతలకు అతీతంగా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఆధునిక సైన్స్ ల్యాబ్స్, డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీలు,క్రీడా వసతులతో ప్రభుత్వ విద్యను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు.పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలు కూడా అత్యుత్తమ విద్యను పొందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.నారాయణపేట వంటి వెనుకబడిన ప్రాంతాలకు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. విద్యతో పాటు సాగునీటి రంగంలో కూడా భారీ మార్పులు తీసుకొస్తూ నారాయణపేట–కొడంగల్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.”బీజేపీ ప్రభుత్వం విద్యార్థులను పరీక్షల యంత్రాలుగా మార్చుతుంటే,కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల కలలను సాకారం చేసే విద్యా వ్యవస్థ కోసం పోరాడుతోందన్నారు.విద్యార్థుల అభిప్రాయాలు, సమస్యలు, సూచనలు తెలుసుకునేందుకు త్వరలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వాటిని రాష్ట్ర, జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. విద్యార్థులు నిరాశకు గురికాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.సలీం,జిల్లా అధికార ప్రతినిధులు వకీల్ సంతోష్ కుమార్, జనార్దన్ రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు కోట్ల.రవీందర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖురేషి,సీనియర్ నాయకులు ఎండి.గౌస్,సుధాకర్,సరాఫ్ నాగరాజ్,అమీరుద్దీన్ అడ్వకేట్,కుర్వ మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

## జాజాపూర్ లో ఘనంగా కాసింసాబ్ పీర్ల సవారీ



నారాయణపేట, జూన్ 24 లోకల్ గైడ్, నారాయణపేట మండలం జాజాపూర్ లో మొహరం వేడుకల్లో భాగంగా పీర్ల పండుగ ఉత్సవాలు ఎంతో ఘనంగా కొనసాగుతున్నాయి.బుధవారం తెల్లవారుజామున కాసింసాబ్ సవారి ఉత్సవాలు ఎంతో వైభవంగా కొనసాగాయి. మంగళవారం పీర్లకు తమ తమ మొక్కుబడులను చెల్లించుకునేందుకు గ్రామీణ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి పీర్ల కు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా భక్తులు పీర్ల పండుగ ఉత్సవాల్లో భాగంగా పీర్ల మసీదు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మేకలను గొర్లను బలి ఇచ్చి తమ తమ మొుక్కుబడులను తీర్చుకున్నారు. తెల్లవారు జామున కాసిం సాహెబ్ పేరును మోస్తూ గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ ఊరేగించా రు.పేర్లకు నీరు పోసి తమ తమ భక్తిని భక్తులు చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా రాజకీయ శిక్షణ శిబిరాలు జయప్రదం చేయండి.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)దేశంలో ప్రస్తుత పరిస్థితులు ఆర్థిక సంక్షోభాలు,మన రాష్ట్రంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు కార్మికులు రైతులు విద్యార్థులు యువకులు ఎదుర్కొంటున్న పరిస్థితులపై మంచిర్యాల జిల్లా కేంద్రశీలో 3రోజుల పాటు నిర్వహించే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు.తాండూరు మండలం ఐబి భగత్ సింగ్ కార్యాలయంలో మండల కార్యదర్శి కొండు బానేష్ అధ్యక్షతన బుధవారం మండల కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతు ఈ రాజకీయ శిక్షణ తరగతులు రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపెల్లి శ్రీనివాస్,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ ల నేతృత్వంలో శిక్షణా తరగతులు బోధించేందుకు సంబంధిత అధ్యాపకులు హాజరవుతారని వివరించారు.ఈ సమావేశంలో నియోజవర్గ కార్యదర్శి దాగం మల్లేష్,జిల్లా సమితి సభ్యులు,సాలిగామ సంతోష్,బయ్యా మొగిలి,మాజీ ఎంపిపి కామెర మల్లయ్య,మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్,కొశాదికారి పట్టి శంకర్,వార్డు మెంబర్ కుర్షింగ తిరుపతి,నాయకులు కామెర దుర్గయ్య,కొండు సాయి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం

# టీజెఎంయూ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సామల ప్రవీణ్, ఉదయరాఘవేంద్ర

### రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ ఆదేశాలతో నూతన బాధ్యతలు

### జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, సమస్యల పరిష్కారమే లక్ష్యం





లోకల్ గైడ్ : భద్రాద్రి ?కొత్తగూడెం, దేశంలో నాలుగవ స్తంభంగా నిలిచి, ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తే జర్నలిస్టుల హక్కుల రక్షణే ధ్యేయంగా తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ టీజేఎంయు (ఎన్ యుజెఐ అనుబంధ సంస్థ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. కొత్తగూడెంలోని సీపీఎం పార్టీ కార్యాలయ హాలులో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ ముగిసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ ఆదేశాల మేరకు నూతన కార్యవర్గాన్ని లాంఛనంగా ప్రకటించారు. ?జిల్లా అధ్యక్షుడిగా సామల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా జి. ఉదయరాఘవేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా కొండా చరణ్, సహాయ కార్యదర్శిగా కత్తి బాలకృష్ణ, కోశాధికారిగా ఏ.ఎం. కుమార్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు నూతన కమిటీకి ఘనస్వాగతం పలికారు.

#### ప్రభుత్వాల తీరుపై నిప్పులు చెరిగిన నూతన సారథులు

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సామల ప్రవీణ్, జి. ఉదయరాఘవేంద్రలు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టీజేఎంయూ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా జర్నలిస్టులకు తప్పుడు హామీలు ఇవ్వడం, ఆ తర్వాత వాటిని విస్మరించడం పరిపాటిగా మారింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను కేవలం ఎన్నికల హామీలకే పరిమితం చేస్తూ, ఆచరణలో చిత్తశుద్ధి చూపడం లేదని వారు తీవ్ర స్థాయిలో విమర్శించారు.

#### జర్నలిస్టుల సమస్యలు: ఎక్కడ వేసిన గొంగళి అక్కడే!

రాష్ట్రంలో చిన్న, పెద్ద మీడియా సంస్థలనే తేడాలు లేకుండా, సంఘాల మధ్య వివక్ష చూపకుండా ప్రభుత్వం సమానత్వం పాటించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ మీడియా అకాడమీ చైర్మన్లు మారుతున్నారే తప్ప, శ్రమజీవులైన జర్నలిస్టుల బతుకులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు దక్కాల్సిన హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇతర కనీస సౌకర్యాలను కల్పించడంలో తాత్సారం చేయడం సరికాదన్నారు.

#### సంఘం బలోపేతానికి పిలుపు

జర్నలిజం విలువలను కాపాడుతూనే, క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి ఒక్క విలేకరికి అండగా నిలబడతామని నూతన కమిటీ హామీ ఇచ్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టీజేఎంయూ ( టీజేఎంయు ) సంఘాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా, జర్నలిస్టుల ఐక్యతను చాటిచెప్పి పాలకుల మెడలు వంచి సమస్యలను సాధించుకుంటామని భరోసా ఇచ్చారు. ?ఈ మహాసభలో జిల్లాలోని వివిధ మండలాల నుండి, నియోజకవర్గాల నుండి తరలివచ్చిన సీనియర్, జూనియర్ జర్నలిస్టులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

# సమన్వయంతో పనిచేసి బాధితులకు న్యాయం అందించాలి: జిల్లా ఎస్పీ వినీత్



నారాయణపేట జూన్ 24:లోకల్ గైడ్, సమన్వయంతో పనిచేసి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు.నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో భరోసా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఎస్పి పాల్గొని మాట్లాడారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న హింస, వేధింపులు, లైంగిక దాడులు మరియు ఇతర నేరాల బాధితులకు తక్షణ సహాయం, రక్షణ, పునరావాసం, కౌన్సెలింగ్ మరియు న్యాయ సహాయం అందించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. బాధిత మహిళలు మరియు చిన్నారులకు అందిస్తున్న సేవలను మరింత బలోపేతం చేయడం సంబంధిత శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, బాధితులకు సమగ్ర సేవలు అందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు.బాధిత మహిళలకు చిన్నారులకు తక్షణ సహాయం చేయడంలో సంబంధిత శాఖలకు ఎలాంటి సమస్యలు వస్తున్నాయా అడిగి తెలుసుకుని వారికి పలు సూచనలు చేశారు. భరోసా సెంటర్ కి వచ్చిన బాధితులకు మెడికల్, లీగల్, సిడబ్ల్యూ సి అధికారుల దగ్గర కు పంపించకుండా వారి వద్దకే అందరూ వచ్చి న్యాయం చేసే విధంగా చూడాలని తెలిపారు. అలాగే వాట్సఅప్ గ్రూప్ ఏర్పాటు చేసి అందులో సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. అలాగే ప్రతి నెల రివ్యూ మీటింగ్ నిర్వహించి ఆ నెలలో ఎంతమంది బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయి,వారికి అందించే ప్రభుత్వ పరిహారం తదితర విషయాలు గురించి చర్చించాలని తెలిపారు.దర్యాప్తు ప్రక్రియలో పోలీసు శాఖతో పాటు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా న్యాయ సేవల సంస్థ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, చైల్డ్‌లైన్, కౌన్సిలర్లు మరియు ఇతర భాగస్వామ్య సంస్థలు సమిష్టిగా పనిచేస్తే బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని పేర్కొన్నారు.బాధితుల కేసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ముఖ్యంగా చిన్నారులకు సంబంధించిన కేసుల్లో అత్యంత సున్నితంగా వ్యవహరించాలని సూచించారు. బాధితుల పునరావాసం, విద్య, వైద్య సహాయం, మానసిక ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.భరోసా కేంద్రం ద్వారా అందుతున్న సేవలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు బాధితులు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయగల వాతావరణాన్ని కల్పించాలని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా ప్రజలకు ముందస్తు అవగాహన చేయాలని అలాగే సమాచారం అందితే వెంటనే సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ మహేష్, సీఐ లు శివ శంకర్, రామ్ లాల్, భగవంత్ రెడ్డి, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి , విక్రం, నరేష్, రమేష్, శిరీష, సునీత, మహేశ్వరి, గాయత్రి, డి ఎం ఎచ్ ఓ జయ చంద్ర మోహన్, రాజేందర్ గౌడ్,చైర్మన్ అశోక్ శ్యామల,సి ఐ లు భగవంత్ రెడ్డి, చైల్డ్‌లైన్ ప్రతినిధులు, భరోసా సెంటర్ సిబ్బంది, దర్యాప్తు అధికారులు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి: డీఎంహెచ్‌వో డాక్టర్ ధనరాజ్

### పోలియో నిర్మూలనలో సూపర్‌వైజర్ల పాత్ర కీలకం -- జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



సిద్దిపేట లోకల్ గైడ్, జూన్ 24:అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు అందేలా సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.హెచ్. ధనరాజ్ సూచించారు.బుధవారం సిద్దిపేట కలెక్టరేట్‌లోని డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయ సమావేశ మందిరంలో పల్స్ పోలియో కార్యక్రమంపై సూపర్‌వైజర్లకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని, బూత్‌ల వద్ద కవర్ కాని చిన్నారులను గుర్తించి ఇంటింటికి వెళ్లి చుక్కలు వేయాలని ఆదేశించారు.ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పర్యవేక్షణ చేపట్టాలని, పోలియో నిర్మూలనలో సూపర్‌వైజర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. బూత్‌ల నిర్వహణ, వ్యాక్సిన్ నిల్వ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి లక్ష్యాలను చేరుకోవాలని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి ప్రియాంక, డాక్టర్ నిర్మల రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహేందర్ రెడ్డి, డెమో నవీన్ రాజ్ కుమార్, హెచ్‌ఈ సత్యనారాయణ, ఎస్‌వో శ్రావణి, ఏఎస్‌వో రమాదేవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నీట్ ప్రశ్నాపత్రాల లీక్ , పరీక్షల రద్దు కు బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి.




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిది జూన్ 24 :కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతుందని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేనారెడ్డి మండిపడ్డారు. బుదవారం వనపర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను విస్మరిస్తే బీజేపీ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవన్నారు. యువత దేశానికి వెన్నెముక వంటివారని, ఆ యువతే దేశ భవిష్యత్తు అని డీసీసీ చీఫ్ శివసేన రెడ్డి అన్నారు...”ఛాత్రోన్ కి గుంజ్” నినాదంతో విద్యార్థుల సమస్యలపై గళమెత్తాలన్నారు. ప్రశ్నాపత్రాల లీక్ లు, పరీక్షల రద్దులు, ఉద్యోగ నియామకాలలో జాప్యం, పెరుగుతున్న నిరుద్యోగం, విద్యా వ్యవస్థలో నెలకొన్న వైఫల్యాలపై విద్యార్థులు, యువత గళమెత్తాలన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు “ఛాత్రోన్ కి గుంజ్” నినాదంతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ హాయాంలో విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షల రద్దులు విద్యార్థుల కష్టాన్ని వృథా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలాది ఖాళీ ఉద్యోగాలు ఉన్నప్పటికీ నియామక ప్రక్రియలు ఆలస్యం కావడం వల్ల యువత నిరాశకు గురవుతున్నార న్నారు. విద్యార్థుల భవిష్యత్తు, ఉద్యోగ అవకాశాలు, నాణ్యమైన విద్య వంటి అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం యువత ఐక్యంగా ముందుకు రావాలని ఆయన సూచించారు. “విద్య, ఉద్యోగాలు, భవిష్యత్తు కోసం విద్యార్థుల గొంతుక దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించాలని, ‘ఛాత్రోన్ కి గుంజ్’ లక్ష్యం” తో ముందుకెళ్లాలన్నారు. విద్యార్థులను సంక్షోభంలోకి బీజేపీ నెట్టేసిందని, నీట్ పరీక్ష ఎంత ఖర్చు చేస్తుందో, కేంద్ర ప్రభుత్వం విద్యకు కేటాయించిన బడ్జెట్ కంటే మూడు వంతులు విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లితండ్రులు ఖర్చు చేస్తున్నారన్నారు. ఇప్పటికే పార్టీలకు అతీతంగా విద్యార్థులు దేశ రాజధానిలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్న సంగతులను ఆయన గుర్తు చేశారు. బీజేపీ పార్టీ అధికారంకు వచ్చినప్పటి నుంచి విద్యావ్యవస్థ పుట్టిందన్నట్లు మాట్లాడడం విడ్డూరకరమన్నారు. దేశంలో ఎస్ఎస్సీ, యుపీఎస్సీ, ఆర్ఆర్బీ, జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షల కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎంతో వ్యయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ వ్యవహరించిందని ఆయన దుయ్యబడ్డారు. అలాగే దేశంలో విద్యార్థుల కోసం, దేశ ప్రగతి కోసం పాటుపడిన నాయకుడు జవహర్ లాల్ నెహ్రూ అన్నారు. ఆయన హాయాంలోనే దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఐఐటీలు , ఏఐఐఎంఎసం , ఐఐఎం లు, యూజీసీ వంటి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలకు పునాది పడిందన్నారు. అందు వలనే నేడు లక్షలాది మంది విద్యార్థులు, శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజనీర్లు ఈ సంస్థల ద్వారా దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న విషయాలను ఆయన గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో విద్యకు విశేష ప్రాధాన్యత ఇస్తూ కులాలకు అతీతంగా ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్, స్కిల్ డెవలప్మెంట్, స్పోర్ట్స్ అథారిటీ యూనివర్సిటీ, నెలకొల్పేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి,శంకర్ ప్రసాద్ ,తి రుపతయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, బి కృష్ణ, ధనలక్ష్మి, సుఖేందర్ రెడ్డి, వాల్యా నాయక్, శరవంద, పాండు సాగర్, నందిమల్ల చంద్రమౌళి, తదితరుల ఉన్నారు.

## కేంద్రం నిధులతోనే పాఠశాలల అభివృద్ధి ప్రైవేటు కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అదనపు గదులను ప్రారంభించిన ఎంపీ.అరుణ



నారాయణపేట జూన్ 24లోకల్ గైడ్, :కేంద్ర ప్రభుత్వం నిధులతోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని ప్రైవేటు కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని పాలమూరు పార్లమెంట్ సభ్యులు డీకే.అరుణ అన్నారు.బుధవారంనారాయణపేట జిల్లా,మండలంలోని కోటకొండ గ్రామంలో ఏ డబ్ల్యూ పి పీఎం శ్రీ పథకంలో భాగంగా 40.50 లక్షల నిధులతో నిర్మించిన పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ అదనపు తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్ లను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ అరుణ మాట్లాడుతూనారాయణపేట జిల్లాలో అత్యధిక విద్యార్థులు ఉన్న పీఎం స్కూల్, మంచి ఫలితాలు సాధించిన పాఠశాల కోటకొండ పీఎం శ్రీ స్కూల్ అన్నారు.ప్రభుత్వ పాఠశా లలో అన్ని మౌలిక సదుపా యాలు ఉండాలని,ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు.చదువులే గొప్ప ఆస్తి.చదువును ఎవరు లాక్కోలేరనీ అన్నారు.నేను దాన్వాడ ప్రభుత్వ పాఠశాలలోనే చదువు మాకు అప్పట్లో ఇంతల మౌలిక సదుపాయాలు లేవు అన్నారు.ఉన్నత చదువులు చదువు చదివి ఉన్నత స్థానంలో ఉండాలనీ సూచించారు.ప్రతి ఒక్కరు చదువుకున్నప్పుడే కుటుంబంఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందుతుందన్నారు.విద్యార్థులుపట్టుదలతో,శ్రద్ధగా చదివి లక్ష్యం నెరవేర్చుకోవాలనీ అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ వికా సిత్ భారత్ లక్ష్యంతో భారత్ అగ్రస్థానంలో ఉండాలని పని చేస్తున్నారు.దేశ భవిష్యత్ మీరే,అన్ని రంగాలలో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి,పగుడాకుల శ్రీనివాసులు,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాసులు,గ్రామ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలి : చర్ల బీఆర్ఎస్ డిమాండ్



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :యూరియా పంపిణీ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేసి, గతంలో మాదిరిగానే ఎలాంటి షరతులు లేకుండా రైతులకు యూరియా అందించాలని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు. బుధవారం చర్లలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయవద్దని చెబుతోందంటూ రైతులను ఆందోళనకు గురి చేస్తోందన్నారు. ఏడు రకాల పంటలు సాగు చేస్తేనే బోనస్ ఇస్తామని చెప్పడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే రైతుబంధు, రైతు బీమా సక్రమంగా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతులను రాజులుగా చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు నష్టం కలిగించే విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. యూరియా సరఫరాలో వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం యూరియా యాప్‌ను తీసుకొచ్చిందన్నారు. గిరిజన ప్రాంతాల్లో చాలా మంది రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం, ఫోన్ సిగ్నల్స్ సరిగా అందుబాటులో లేకపోవడం వల్ల యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేయడం సాధ్యం కాదన్నారు. యాప్‌ను వినియోగించగలిగిన రైతులకు మాత్రమే యూరియా అందే పరిస్థితి ఏర్పడితే, మిగతా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి యూరియా యాప్ విధానాన్ని ఉపసంహరించుకుని రైతులకు సులభంగా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లబ్బాయి, గోరెంట్ల వెంకటేశ్వరరావు, కారం కన్నారావు, ఆంబోజి సతీష్, గాదశెట్టి కిషోర్, కుక్కడపు సాయి సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మధిర ఇన్స్పెక్టర్ రమేష్ పిలుపునిచ్చారు.



మధిర జూన్ 24 (లోకల్ గైడ్ ):-పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.విద్యార్థులకు మత్తు పదార్థాల వలన కలిగే శారీరక,మానసిక దుష్ప్రభావాలు,అలాగే ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం ఉండే చట్టపరమైన శిక్షలు గురించి క్లుప్తంగా విద్యార్థులకు క్షుణ్ణంగా వివరిస్తూ...చెడు స్నేహితుల ప్రభావం సామాజిక ఒత్తిళ్ల డ్రగ్స్ వైపు తీసుకెళ్లే విధానంపై విద్యార్థులకు మార్గదర్శనం ఇవ్వడం జరిగింది. మాదక ద్రవ్యాల వినియోగం విద్య,భవిష్యత్ కెరీర్,కుటుంబంపై కలిగించే ప్రతికూల ప్రభావాలను ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వివరించారు.

## విద్యుత్ యాదాద్రి పవర్ ప్లాంట్ లో ప్రైవేటీకరణకు నిరసనగా ఉద్యోగులు , కార్మికులు , ఇంజనీర్లు




ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి పవర్ ప్లాంట్ యాష్ కోల్ రంగాలను అవుట్సోర్సింగ్ లో నిర్వహించడానికి టెండర్లు పిలిచిన ధానికి వ్యతిరేకంగా టిఎస్ పి ఈ జేఏసీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు . కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేయడంలో చాలా ముందుకు వెళుతున్నాయని వీటిని తాము తీవ్రంగా ఎదుర్కొంటామని జాయింట్ యాక్షన్ కమిటీ వారు అన్నారు . రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు , జనరేటింగ్ స్టేషన్లలో రోజు ప్రైవేటీకరణ వ్యతిరేక నిరసన కార్యక్రమాలు నడుస్తున్నాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఉద్యోగ , కార్మిక , ఇంజనీర్ సంఘాలు పాల్గొంటున్నారని వారు తెలిపారు . ఈ నిరసన కార్యక్రమానికి 1104 యూనియన్ ప్రాంతీయ కార్యదర్శి టి .శేషగిరిరావు , 327 కార్యదర్శి సీతారాం గోపాల్ , సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం .ప్రసాద్ , ఇంజనీర్ల సంఘా నాయకులు , తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ బ్రాంచ్ సెక్రటరీ పి యన్ వి.విక్రమ్ , సర్కిల్ సెక్రెటరీ రామకృష్ణ , సతీష్ , తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ బ్రాంచి సెక్రటరీ టి.కిరణ్ , ఎస్.కె ఖాదర్ బాబా , లక్ష్మీ ప్రియ , భవాని , యూనియన్ నాయకులు శ్రీధర్ , పి.సురేష్ , ఏ. రవికుమార్ , డి ఉపేందర్ , మానస , రజిని , కిరీటి , వివేక్ , శివరామకృష్ణారెడ్డి , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## 2026-27 సంవత్సరమునకుగాను (3) సంవత్సరముల న్యాయ పరిపాలనలో శిక్షణ పొందుటకు దరఖాస్తులు

### జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్రీ యం జయపాల్ రెడ్డి



లోకల్ గైడ్, వికారాబాద్ :వికారాబాద్ జిల్లా షేడ్యుల్ కులాలు అభివృద్ధి అధికారి ఎం జైపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు వికారాబాద్ జిల్లాలకు చెందిన అర్హులైన షెడ్యూల్డ్ కులాలకు చెందిన లా గ్రాడ్యుయేట్ల నుండి దరఖాస్తులు కోరడమైనది.

**నిబంధనలు:**

1) సెంట్రల్ యూనివర్శిటి గ్రాంట్స్ కమీషన్ వారిచే గుర్తింపబడిన ఇన్స్టిట్యూషన్స్ మరియు సెంట్రల్ యాక్ట్ లేదా ప్రోవిజినల్ యాక్ట్ క్రింద లేదా ఇన్ కార్పోరేషన్ చేయబడిన లేదా స్థాపించబడిన, భారత దేశములోని ఏదేని యూనివర్శిటి నుండి ఏదేని బెసిక్ డిగ్రీ మరియు లా డిగ్రీ పొందినవారు. 2)అభ్యర్థి ఆతను/ఆమె తల్లిదండ్రులు/గార్డియున్ల వార్షిక ఆదాయము సంవత్సరమునకు రూ.2.00 లక్షలు మించరాదు. 3)అభ్యర్థి గత సంవత్సరములలో ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని యుండరాదు. 4) ఎంపిక చేయబడిన అభ్యర్థులు న్యాయ పరిపాలనలో (3) సంవత్సరముల వ్యవధికి శిక్షణ పొందవలసియుంటుంది. 5) ఎంపిక చేయబడిన అభ్యర్థులకు (3) సంవత్సరముల వరకు నెలకు రూ.3 000/- లు స్టైఫండ్ ఇవ్వబడును. (హాజరు పత్రము సమర్పించవలెను ). 6) మొదటి సంవత్సరము మాత్రమే లా పుస్తకములు మరియు ఫర్నిచరు కొనుగోలు చేయు నిమిత్తము రూ.50,000/- లు మంజూరు చేయబడును. 7) ఈ శిక్షణ కొరకు వికారాబాద్ జిల్లాల అభ్యర్థులు మాత్రమే ఎంపిక చేయబడతారు .ఎంపిక చేయబడిన అభ్యర్థులు లా అధికారులు ఉన్న జిల్లా కోర్టులు, మొబైల్, కోర్టులు మరియు సెషన్ కోర్టు మరియు డివిజినల్ స్థాయి, తాలూకా స్థాయిలోని కోర్టులలోని గవర్నమెంట్ ప్లీడర్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వగైరాల వంటి జిల్లాలోని లా అధికారులకు శిక్షణ నిమిత్తము పంప బడతారు.న్యాయపరిపలనలో శిక్షణ పొందుటకు ఆసక్తి గల అభ్యర్థులు, వారి వివరాలను జుజూఖంం ఔవఎంఉవ ద్వారా తేదీ 31-07-2026 లోగా రిజిస్టరు చేసుకొనవలెను. అర్హులైన అభ్యర్థులు తరువాత తెలియచేయబడే తేదీన వ్యక్తిగత ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఈ జిల్లా యొక్క సెలక్షన్ కమిటి సమక్షమున జిల్లా కలెక్టర్, వికారాబాద్ జిల్లా కార్యాలయము నందు హాజరు కావలసియుండును.

## బ్యాంకు రుణాల పంపిణీ ద్వారా ఆర్థికాభివృద్ధికి పాటుపడాలి... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### 2026-27లో పంట రుణాల పంపిణీ లక్ష్యాలను 100 శాతం సాధించాలి
### విద్యా రుణాలపై విద్యార్థులకు మరింత అవగాహన కల్పించాలి
### మహిళా సంఘాల ఎన్‌పీఏల తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించాలి



ఖమ్మం, జూన్ -24:లోకల్ గైడ్ :బ్యాంకు రుణాల పంపిణీ ద్వారా జిల్లా ఆర్థికాభివృద్ధికి మరింత పాటుపడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశంలో బ్యాంకుల 2025-26 ఆర్థిక సంవత్సర పని తీరును సమీక్షించి, 2026-27 సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగాల రుణాల విభాగంలో నిర్దేశించుకున్న రూ.11,635.78 కోట్ల లక్ష్యానికి





గాను, రూ.12,551.44 కోట్లు అందించి, 107.87 శాతం నమోదు చేసినందుకు జిల్లా బ్యాంకింగ్ రంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయ రుణాలు పంపిణీలో జిల్లా బ్యాంకులు ముందంజలో ఉన్నాయని, వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ.8378.18 కోట్ల లక్ష్యానికి గాను రూ.9841.64 కోట్లు రుణాల రూపంలో అందించి, 117.47 శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. ఇందులో వ్యవసాయ రంగంలో పంట రుణాల పంపిణీ లక్ష్యం రూ.4,487.89 కోట్లు కాగా, రూ.4,008.20 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ టర్మ్ లోన్ల పంపిణీలో 134.82 శాతం ప్రగతి నమోదైందన్నారు. ఎంఎస్ఎంఈ రంగంలో రూ.2,968 కోట్ల లక్ష్యానికి గాను రూ.2,293 కోట్ల రుణాలు పంపిణీ చేసి 77.25 శాతం లక్ష్య సాధన జరిగినట్లు తెలిపారు. విద్యా రుణాల విషయంలో రూ.96.98 కోట్ల లక్ష్యానికి కేవలం రూ.28 కోట్లు మాత్రమే పంపిణీ కావడం గమనార్హమన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ విద్యా రుణాలపై విస్తృత అవగాహన కల్పించి, రాబోయే ఆర్థిక సంవత్సరంలో మరింత మంది విద్యార్థులు విద్యా రుణాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ రుణాల పంపిణీలో 238 శాతం లక్ష్య సాధన నమోదైందని, జిల్లాలో ప్రస్తుతం 232 బ్యాంకు శాఖలు సేవలు అందిస్తున్నాయని తెలిపారు.జిల్లాలో స్వయం ఉపాధి ప్రోత్సాహంలో భాగంగా ముద్ర పథకం క్రింద రూ.536 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద రూ.13.17 కోట్ల వ్యయంతో 271 ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, వాటి ద్వారా 2,981 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల అభివృద్ధి పథకం క్రింద 65 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద 1,554 దరఖాస్తులకు బ్యాంకులు ఆమోదం తెలపగా, 1524 మందికి రూ.12.43 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.మహిళా సాధికారతలో భాగంగా జిల్లాలోని 9,599 స్వయం సహాయక సంఘాలకు రూ.891.67 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు తెలిపారు. అయితే 1,036 సంఘాలకు సంబంధించిన రూ.25.56 కోట్ల ఎన్‌పీఏలు ఆరు నెలలకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటి తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకర్లకు సూచించారు.పట్టణ ప్రాంతాల్లో 1,070 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎస్సీ అభివృద్ధి శాఖకు సంబంధించి 171 యూనిట్లు గ్రౌండింగ్ దశలో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ యశ్వంత్ సాయి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రవీణ్, ఎస్సీ అభివృద్ధి అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖమ్మం ఎల్డిఎం రవి ప్రసాద్, ఇతర బ్యాంక్ అధికారులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడు ఇడమయ్యకు అండగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలంలోని మారుమూల గ్రామమైన బక్కచింతలపాడు గ్రామానికి చెందిన వికలాంగుడు ఇడమయ్యకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు చేయూతనందించారు. రెండు కాళ్లు కోల్పోయి, చేతులు కూడా సరిగా పనిచేయని క్లిష్ట పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్న ఇడమయ్య కుటుంబం గురించి తెలుసుకున్న ఆయన స్పందించి ఆర్థిక సహాయం అందించారు. బుధవారం ఇడమయ్య, సుశీల దంపతులకు క్వింటా బియ్యంతో పాటు పది రోజులకు సరిపడా ముడి సరుకులు మరియు రూ.2 వేల నగదు సహాయాన్ని అందజేశారు. అలాగే ఇడమయ్యకు వికలాంగుల పింఛన్ మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇడమయ్య కుటుంబానికి దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. బాధిత కుటుంబానికి సహకారం అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, తుడుం దెబ్బ మండల నాయకులు శ్యామల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పినగర్ కాలనీలో ముళ్లకంచె తొలగించి పార్కింగ్ స్థలాన్ని పరిరక్షించాలి : చిరు వ్యాపారుల వినతి



భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం పట్టణంలోని శిల్పినగర్ కాలనీలో ఉన్న పార్కింగ్ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమిస్తున్నారని ఆరోపిస్తూ తహశీల్దార్‌కు స్థానిక చిరు వ్యాపారులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జనగం భాగ్యలక్ష్మి తహశీల్దార్‌కు లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, శిల్పినగర్ కాలనీలోని పార్కింగ్ స్థలంలో కొందరు వ్యక్తులు స్థంభాలు పాతి ముళ్లతీగల కంచె ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ విషయమై ప్రశ్నించగా సంబంధిత అధికారులు తమకు అనుమతులు ఇచ్చినట్లు వారు చెబుతున్నారని పేర్కొన్నారు. భద్రాచలానికి వచ్చే పర్యాటకులు, యాత్రికుల వాహనాల పార్కింగ్ సౌకర్యంపై ఆధారపడి అనేక మంది చిరు వ్యాపారులు జీవనం సాగిస్తున్నారని, పార్కింగ్ స్థలం ఆక్రమణకు గురైతే వ్యాపారాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కరకట్ట నిర్మాణ సమయంలో అక్కడ నివాసం ఉన్న కుటుంబాలను తరలించి ఆదర్శనగర్ కాలనీలో స్థలాలు కేటాయించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం పార్కింగ్ స్థలాన్ని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీంతో భద్రాచలం వచ్చే భక్తులకు పార్కింగ్ సమస్య తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి సంబంధిత స్థలంపై విచారణ జరిపి, అక్రమంగా ఏర్పాటు చేసిన ముళ్లకంచెను తొలగించి పార్కింగ్ స్థలాన్ని పరిరక్షించాలని చిరు వ్యాపారులు కోరారు. అలాగే చిన్న వ్యాపారుల జీవనోపాధిని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బిజెపి నేత తల్లిని పరామర్శించిన ఎంపీ అరుణ



నారాయణపేట జూన్ 24:లోకల్ గైడ్ : బిజెపి రాష్ట్ర నాయకులు,మాజీ జిల్లా బిజెపి అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు తల్లి వెంకటమ్మ 93 ఏళ్ల వయసులో అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని బుధవారం వారి ఇంటికి వెళ్లి పరమార్శించారు.బుధవారం నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో పాఠశాల అదనపు గదుల ప్రారంభోత్సవం నిర్వహించారు.పగుడాకుల శ్రీనివాసులు తల్లి అనారోగ్యం విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరమార్శించారు.

## బోనకల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం, జూన్ - 24లోకల్ గైడ్ :బుధవారం మధిర నియోజకవర్గం బోనకల్ మండలంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బోనకల్ మండలం చిరునోముల గ్రామంలో చిరునోముల నుండి వత్సవాయి ఆర్ అండ్ బి రోడ్ వరకు రూ. 320 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్, ముష్టికుంట గ్రామంలో ముష్టికుంట ఎస్సి కాలనీలో రూ. 73 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రెయిన్ల నిర్మాణ పనులకు, ముష్టికుంట నుండి నాగులవంచ-చొప్పకట్లపాలెం పీఆర్ రోడ్ వరకు రూ. 475 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు, ముష్టికుంట నుండి గార్లపాడు వరకు రూ. 550 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు, బోనకల్ ఆర్ అండ్ బి రోడ్ నుండి చిరునోముల వరకు రూ. 330 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, మధిర ప్రాంతంలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ, పట్టణాల అభివృద్ధి ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు సులభ రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. బుధవారం చేపట్టిన గ్రామీణ రహదారి పనులకు సుమారు రూ. 17 కోట్ల 48 లక్షలు పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత రైతులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎస్ఈ యాకూబ్, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, డిపిఓ రాంబాబు, మండల తహసీల్దార్, ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
జనరల్ న్యూస్
గురువారం -25- జూన్ - 2026

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం.



లోకల్ గైడ్/బంట్వారం మండల కేంద్రంలోని నూర్నంపల్లి నిర్మల--చంద్రయ్య దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. పేదల సంక్షేమం, అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం గౌరవప్రదమైన జీవనం సాగించేలా సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి: కలెక్టర్ కె. హైమావతి

### నిర్ణీత గడువులోగా అన్ని శాఖల పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 24:హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో



ఆర్డీవో రామ్మూర్తితో కలిసి ఆయా మండలాల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, హెల్త్ సబ్ సెంటర్లు, అంగన్‌వాడీ టాయిలెట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మతులు, కాంపౌండ్ వాల్‌లు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పీహెచ్‌సీల మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రహదారి నిర్మాణాలను పూర్తి చేయాలని, హుస్నాబాద్-కొత్తపల్లి నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు.మున్సిపల్ పరిధిలో జంక్షన్ డెవలప్‌మెంట్, ఎల్లమ్మ చెరువుకు వెళ్లే రహదారి, అర్బులు, సుందరీకరణ పనులు తదితరాలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.సిద్దిపేట-ఎల్కతుర్తి జాతీయ రహదారి పనుల్లో 85 శాతం పూర్తయ్యాయని, పందిళ్ల టోల్ ప్లాజా నిర్మాణం, బస్వాపూర్ అటవీ అనుమతుల అనంతరం రహదారి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. రహదారి వెంబడి ఉన్న విగ్రహాల తొలగింపుపై సంబంధిత గ్రామాల సర్పంచులు, కార్యదర్శులతో సమావేశమై ప్రజల సమక్షంలో చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ ఉపకేంద్రాలను త్వరగా పూర్తి చేయాలని, గౌరవెల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో మిషన్ భగీరథ పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించి వంద శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్, గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని సూచించారు.రైతు వేదికలలో విత్తన మేళాల ద్వారా సన్న వడ్లు, పప్పుధాన్యాలు, కూరగాయలు వంటి ఆరుతడి పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు.

## చిత్రపురి కాలనీ వ్యవహారాల నిర్వహణకు పిక్ కమిటీ నియామకం



కుత్బుల్లాపూర్ జూన్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి)తెలుగు సినీ వర్కర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ (ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీ)లో ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గం ఏర్పడే వరకు సొసైటీ పరిపాలనా వ్యవహారాలను నిర్వహించేందుకు కో-ఆపరేటివ్ శాఖ పర్సన్ ఇన్ ఛార్జ్ (పిక్) కమిటీని నియమించింది.కో-ఆపరేటివ్ శాఖ అధికారి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో నూతన పిక్ కమిటీ బాధ్యతలు చేపట్టింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు సొసైటీ పరిపాలన, నిర్వహణ, సభ్యులకు సంబంధించిన సేవలు నిరంతరాయంగాకొనసాగేందుకు ఈ కమిటీ పర్యవేక్షణ చేయనుంది.పిక్ కమిటీ లో డి.స్వామి గౌడ్ చైర్మన్‌గా, సంయుక్త ప్రభాకర్ రెడ్డి సభ్యురాలిగా, డి. రమేష్ బాబు సభ్యుడిగా నియమితులయ్యారు.సొసైటీ కార్యకలాపాలు సజావుగా కొనసాగడంతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రక్రియలను నిబంధనలకు అనుగుణంగా సమన్వయం చేస్తూ కమిటీ తన బాధ్యతలను నిర్వర్తించనుంది.

## ఉద్యోగులు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




కామారెడ్డి లోకల్ గైడ్ జూన్ 24జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఐకేపీ, డీఆర్డీఏ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి ప్రత్యేక ఉచిత ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 263 మంది ఉద్యోగులు పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో రక్తపోటు (బీపీ), రక్తంలో చక్కెర స్థాయిలు (షుగర్), ఈసీజీ, 2డీ ఎకో, కంటి పరీక్షలు తదితర వైద్య పరీక్షలను నిపుణులైన వైద్యులు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి వైద్య సూచనలు, తదుపరి చికిత్సలపై సలహాలు అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రజాసేవలో నిరంతరం కృషి చేస్తున్న ఉద్యోగులకు ఆరోగ్య పరిరక్షణ అత్యంత అవసరమని అన్నారు. విధి నిర్వహణలో పని ఒత్తిడి, ప్రయాణాలు, క్షేత్రస్థాయి బాధ్యతల మధ్య ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణంలోనే వైద్య సేవలు అందించడం వల్ల ఉద్యోగులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఉద్యోగుల సంక్షేమం కోసం తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ సీఈవో, రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ దివ్య దేవరాజన్ చేపట్టిన ఈ కార్యక్రమంఅభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమం, సేవల సామర్థ్యం పరస్పరం అనుసంధానమై ఉన్నాయని, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించడం ద్వారా ఆరోగ్యంపై అవగాహన పెరిగి పనితీరుమెరుగుపడుతుందని అన్నారు.శిబిరాన్ని అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి, డీఆర్డీఓ దామోదర్ రెడ్డి, అదనపు డీఆర్డీఓ విజయలక్ష్మి సందర్శించి వైద్య సేవల అమలును పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణలో ఎలక్షన్ కోఆర్డినేటర్ పవన్ కీలక పాత్ర పోషించారు.ఆరోగ్య శిబిరంలో యశోద ఆసుపత్రి వైద్య బృందంతో పాటు నిజామాబాద్‌కు చెందిన మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొని సేవలందించారు. ఉద్యోగుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడంతో పాటు, ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేయడంలో ఈ శిబిరం ఉపయోగకరంగా నిలిచిందన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: కలెక్టర్ కె. హైమావతి

### జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం -- అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాలి



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 24:భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడడంతో పాటు, మరణించిన, డూప్లికేట్ మరియు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల పేర్లను గుర్తించి తొలగించడం అని పేర్కొన్నారు.భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి సేకరిస్తారని తెలిపారు. ప్రతి నమోదిత ఓటరు తమ వివరాలను ధృవీకరించి సంబంధిత బీఎల్‌వోకు ఫారాన్ని సమర్పించాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించబడినట్లు పేర్కొన్నారు.ఓటర్ల సౌకర్యార్థం జిల్లా స్థాయి, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కడ 2002 ఓటరు జాబితాలు, ఎన్యుమరేషన్ ఫారాలు మరియు ఇతర అవసరమైన సమాచారం అందుబాటులో ఉంటుందని చెప్పారు.జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, అనంతరం ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తారని తెలిపారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు ఫారం-6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, వివరాల సవరణకు ఫారం-8, అభ్యంతరాలకు ఫారం-7 సమర్పించవచ్చని వెల్లడించారు.అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిశీలించి పరిష్కరించిన అనంతరం అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు.రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి బీఎల్‌వోలతో సమన్వయం చేసుకోవాలని, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన మరియు డూప్లికేట్ ఓటర్ల గుర్తింపు, వలస వెళ్లిన ఓటర్ల వివరాల సేకరణలో చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి కోరారు.

## బాన్సువాడలో ఆహార భద్రత అధికారి ఆకస్మిక తనిఖీలు -- నిబంధనలు ఉల్లంఘించిన వారికి హెచ్చరిక



కామారెడ్డి లోకల్ గైడ్ జూన్ 24కామారెడ్డి: బాన్సువాడలోని పలు హోటళ్లు, రిటైల్ దుకాణాల్లో ఆహార భద్రత అధికారి జి. విక్రమ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో అపరిశుభ్రంగా నిల్వ చేయడం, ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులు వాడటం గుర్తించి నిర్వాహకులను ఆహార భద్రత అధికారి తీవ్రంగా హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది వ్యక్తిగత శుభ్రత లోపించింది. అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాల, హైదరాబాద్‌కు పంపించారు. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చట్టం-2006 ప్రకారం చర్యలు తీసుకుంటారు.హోటళ్లు, దుకాణాల యజమానులు పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది శుభ్రత పాటించాలని, రిటైల్ వ్యాపారులు లేబులింగ్ నిబంధనలు తప్పక పాటించాలని ఆహార భద్రత అధికారి ఆదేశించారు.

## ఆకస్మిక తనిఖీల్లో కలెక్టర్ హైమావతి.. పాఠశాల, పీహెచ్‌సీలో సేవలపై ఆరా

### విద్యార్థులకు క్రమశిక్షణతో చదువు -- రోగులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 24:జిల్లా కలెక్టర్ కె. హైమావతి బుధవారం నారాయణరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి విద్యా, వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడారు. సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యంతో చదువుకోవాలని సూచించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి మధ్యాహ్న భోజన నాణ్యత, కామన్ డైట్ మెనూ అమలుపై ఆరా తీశారు. మెనూను తప్పనిసరిగా పాటిస్తూ రుచికరమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్, ఉపాధ్యాయులు పై అధికారుల అనుమతి లేకుండా సెలవులు తీసుకోవద్దని సూచించారు. ఒలింపిక్ రన్ కార్యక్రమానికి వెళ్లిన వ్యాయామ ఉపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఫోన్ ద్వారా ఆదేశించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని, సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు



సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉందని, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవద్దని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఓపికగా, అత్యంత జాగ్రత్తగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.విద్యా, వైద్య రంగాల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## మంచి మనసు చాటుకున్న కుల బంధువు మద్దా మల్లేశ్వర్ రావు

### ఆంధ్రలో పుట్టినా.. తెలంగాణ ఆత్మగౌరవ భవనానికి అండగా నిలిచిన మహాదాత




ఉమ్మడి జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):తను ప్రకటించిన రూ.5 లక్షల విరాళాన్ని పూర్తిగా అందజేసి ఆదర్శంగా నిలిచిన పారిశ్రామికవేత్త.హైదరాబాద్,కోకాపేటలో తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం నిర్మిస్తున్న పెరిక ఆత్మగౌరవ భవనానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, దక్షిణ మధ్య రైల్వే టెలికం అడ్వైజర్, నీలకంఠ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, "టీ బ్రేక్" వ్యవస్థాపకులు మద్దా మల్లేశ్వర్ రావు తన ఉదారతను మరోసారి చాటుకున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో జన్మించినప్పటికీ తెలంగాణ పెరిక సమాజ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రత్యేక అభిమానం కలిగిన మల్లేశ్వర్ రావు, గతంలో కోకాపేట పెరిక ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. అందులో ఇప్పటికే రూ.3 లక్షలు అందజేయగా, మిగిలిన రూ.2 లక్షలను తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం అధ్యక్షులు డాక్టర్ గటిక విజయ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి కుంచాల శ్రీనివాస్ సమక్షంలో అందజేశారు. దీంతో ప్రకటించిన మొత్తం రూ.5 లక్షల విరాళాన్ని పూర్తిగా అందించిన దాతగా నిలిచారు.ఈ సందర్భంగా మల్లేశ్వర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం చేపడుతున్న సేవా, సంక్షేమ కార్యక్రమాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. తెలంగాణలో పెరిక సమాజం ఐక్యత, అభివృద్ధి, సామాజిక సేవలో ముందంజలో నిలుస్తుండటం గర్వకారణమని పేర్కొన్నారు.ఎల్‌బీ నగర్ సహారా కాలనీలో నివసిస్తున్న మల్లేశ్వర్ రావు టెలికం ఫైబర్ కేబుల్ రంగంలో విశిష్ట గుర్తింపు పొందారు. దక్షిణ మధ్య రైల్వేతో పాటు పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఫైబర్ కేబుల్ సేవలు అందిస్తున్నారు. అలాగే "టీ బ్రేక్" పేరిట తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో వందలాది టీ కౌంటర్లను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.రిటైర్డ్ అదనపు ఎస్పీ కరణం శ్రీకాంత్ చొరవతో తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం కార్యక్రమాలకు మల్లేశ్వర్ రావు నిరంతరం సహకరిస్తున్నారు.మద్దా మల్లేశ్వర్ రావు సేవాభావాన్ని అభినందిస్తూ తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం గౌరవ అధ్యక్షులు మద్దా లింగయ్య ,ఆత్మగౌరవ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ సుందరి వీర భాస్కర్ , కో - చైర్మన్ చుంచు ఉషన్న పెరిక విద్యార్థి వసతి గృహం అధ్యక్షులు డా.దొంగరి వెంకటేశ్వర్లు ,పెరిక పరపతి సంఘం అధ్యక్షులు అందె శ్రీనివాస్, పెరిక సంక్షేమ సమితి అధ్యక్షులు బత్తిని పరమేష్ , కుల పెద్దలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన పోలీస్ కమిషనర్





హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్24(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం సుబేదారి పోలీస్ స్టేషన్ ఆవరణలోని మహిళా పోలీస్ స్టేషన్-1ను సందర్శించి, నూతనంగా ఏర్పాటు చేయనున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రానికి సంబంధించిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాలు, కార్యాచరణ అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.అనంతరం పోలీస్ కమిషనర్ వరంగల్ రంగంపేటలోని మహిళా పోలీస్ స్టేషన్--2లో ప్రస్తుతం కొనసాగుతున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం నిర్వహణ విధానం, కేసుల పరిష్కార ప్రక్రియ, నిర్వహిస్తున్న రికార్డులు, నమోదు పుస్తకాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా కౌన్సిలర్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరు, బాధ్యతలు, కేంద్రం ద్వారా అందిస్తున్న సేవల గురించి కూడా పోలీస్ కమిషనర్ సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ సదయ్య, మహిళా పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు సువర్ణ, సూర్యప్రసాద్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాత, సుబేదారి ఇన్‌స్పెక్టర్ రంజిత్ కుమార్, సర్వోదయ కార్యదర్శి డా. దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించా

### ఎస్ఐఆర్-2026 విజయవంతానికి ప్రతి ఒక్కరూ తోడ్పడా

### డబుల్ ఓట్లపై చట్టపరమైన చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్24(లోకల్ గైడ్ న్యూస్):ఎస్ఐఆర్-2026పై మీడియా ప్రతినిధులతో అవగాహన సమావేశం లో ఓటరు జాబితాను మరింత ప్రామాణికంగా, పారదర్శకంగా రూపొందించే లక్ష్యంతో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమానికి ప్రజలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా సహకరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కోరారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్ఐఆర్-2026 అమలు విధానం, ఎన్యుమరేషన్ ప్రక్రియ, ఓటర్ల బాధ్యతలపై సమగ్ర వివరణ అందించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి ప్రత్యేక ప్రజెంటేషన్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారం పూరించే విధానాన్ని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సరైన సమాచారం చేరవేసే విషయంలో మీడియా కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఎస్ఐఆర్‌పై అపోహలు, అనుమానాలు తొలగించి అవగాహన పెంపొందించడంలో మీడియా సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఓటరూ ఈ ప్రక్రియలో భాగస్వామి అయ్యేలా విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లో నిర్వహించిన ముందస్తు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సానుకూల ఫలితాలను ఇచ్చిందన్నారు. వరంగల్ పశ్చిమలో 68 శాతం, పరకాలలో 87 శాతం మేర మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని చెప్పారు. వాటిని పూర్తిగా నింపి తిరిగి సమర్పించడం ద్వారా ఓటర్లు తమ వివరాలను ధృవీకరించుకోవాలని సూచించారు. అవసరమైన చోట బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు మార్గనిర్దేశం చేస్తారని తెలిపారు.మరణించిన వ్యక్తుల పేర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లు, బహుళ ప్రాంతాల్లో నమోదైన ఓట్లను గుర్తించి నిబంధనల ప్రకారం సవరిస్తామని చెప్పారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు అయి ఉండటం లేదా తప్పుడు వివరాలు సమర్పించడం చట్టవిరుద్ధమని, సంబంధిత వ్యక్తులపై నిబంధనల మేరకు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈసిఐ సెక్షన్ 31 ప్రకారం రెండుచోట్ల ఓటు హక్కు కలిగి వుండటం నేరమని, దీనికి సదరు వ్యక్తులపై చట్ట ప్రకారం సంవత్సరం జైలు శిక్షతో పాటు జరిమానా విధించడం జరుగుతోందని అన్నారు.ఎస్ఐఆర్‌కు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు, 1800 425 1126 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సేకరించిన వివరాలను అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిశీలన చేపడతామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడమే ఎస్ ఐ ఆర్ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ఎస్ఐఆర్-2026 విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్ఓ కె. శ్రీనివాస్, డీపీఆర్ఓ అయూబ్ అలీ,ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ యాదాద్రి పవర్ ప్లాంట్ లో ప్రైవేటీకరణకు నిరసనగా ఉద్యోగులు , కార్మికులు , ఇంజనీర్లు



(లోకల్ గైడ్' ఖమ్మం)ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి పవర్ ప్లాంట్ యాష్ కోల్ రంగాలను అవుట్సోర్సింగ్ లో నిర్వహించడానికి టెండర్లు పిలిచిన ధానికి వ్యతిరేకంగా టిఎస్ పి ఈ జేఏసీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు . కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేయడంలో చాలా ముందుకు వెళుతున్నాయని వీటిని తాము తీవ్రంగా ఎదుర్కొంటామని జాయింట్ యాక్షన్ కమిటీ వారు అన్నారు . రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు , జనరేటింగ్ స్టేషన్లలో రోజు ప్రైవేటీకరణ వ్యతిరేక నిరసన కార్యక్రమాలు నడుస్తున్నాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఉద్యోగ , కార్మిక , ఇంజనీర్ సంఘాలు పాల్గొంటున్నారని వారు తెలిపారు . ఈ నిరసన కార్యక్రమానికి 1104 యూనియన్ ప్రాంతీయ కార్యదర్శి టి .శేషగిరిరావు , 327 కార్యదర్శి సీతారాం గోపాల్ , సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం .ప్రసాద్ , ఇంజనీర్ల సంఘ నాయకులు , తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ బ్రాంచ్ సెక్రటరీ పి యన్ వి.విక్రమ్ , సర్కిల్ సెక్రెటరీ రామకృష్ణ , సతీష్ , తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ బ్రాంచి సెక్రటరీ టి.కిరణ్ , ఎస్.కె ఖాదర్ బాబా , లక్ష్మీ ప్రియ , భవాని , యూనియన్ నాయకులు శ్రీధర్ , పి.సురేష్ , ఏ. రవికుమార్ , డి ఉపేందర్ , మానస , రజిని , కిరీటి , వివేక్ , శివరామకృష్ణారెడ్డి , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## ఉచిత సివిల్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్24(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధ్యయన కేంద్రం (స్టడీ సర్కిల్), బంజారాహిల్స్, హైదరాబాద్‌లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఖులాజ) సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (జుూూ) -- 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్, తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కలెక్టరేట్ లో బుధవారం కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ, తెలంగాణలోని 33 జిల్లాలకు చెందిన నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై, కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించని అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు.అభ్యర్థులు 19 జూన్ 2026 నుంచి 12 జూలై 2026 వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 19 జూలై 2026న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన అభ్యర్థులకు హైదరాబాద్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత వసతి, భోజన సదుపాయాలతో కూడిన సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ హనుమకొండ జిల్లా అధికారి బి. నిర్మల, తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ సంచాలకులు డా. కె. జగన్ మోహన్, పర్యాటక అభివృద్ధి శాఖ జిల్లా అధికారి ఎం. శివాజీ, కనకరాజు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి



లోకల్ గైడ్ /సంగారెడ్డి:సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని తక్షణమే ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు లేఖ రాశారు.లేఖను ఈరోజు జరిగిన దిశ మిటింగ్ లో అందజేశారు.కేంద్ర ప్రభుత్వం 2024లో తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేసిన ఏడు కొత్త జవహర్ నవోదయ విద్యాలయాలలో ఒకటి సంగారెడ్డి జిల్లాకు కేటాయించబడిందని మీూ చింత ప్రభాకర్ పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు విద్యాలయం ప్రారంభం కాలేదని, దీంతో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి మండలం , కంది మండలం, కొండాపూర్ మండలాల పరిధిలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, 2026-27 విద్యాసంవత్సరం లోనే విద్యాలయం ప్రారంభించేందుకు అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్‌ను కోరారు.జిల్లా విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం జవహర్ నవోదయ విద్యాలయం ఎంతో ఉపయోగకరమని, ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఒలింపిక్ డే రన్ దోహదం చేస్తుంది: ఎమ్మెల్యే చింత ప్రభాకర్



లోకల్ గైడ్ /సంగారెడ్డి:ఒలింపిక్ డే రన్ అనేది కేవలం క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడమే కాకుండా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మైదానంలో నిర్వహించిన 40వ అంతర్జాతీయ ఒలింపిక్ డే రన్ కార్యక్రమాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఒలింపిక్ టార్చ్ వెలిగించి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ యువత క్రీడలను జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఒలింపిక్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని, క్రీడా రంగంలో మరింత మంది యువత రాణించాలని ఆకాంక్షించారు.అంబేద్కర్ మైదానం నుంచి ఐబీ వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు హరికిషన్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ జగన్, సంయుక్త కార్యదర్శులు వెంకటేశం, జేశ్వంత్ గౌడ్, పీఈటీ సంఘం బాధ్యులు షర్ఫుద్దీన్, సుభాష్ గౌడ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి

### ఎంపీ సురేష్ షెట్కర్

### అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

### ఎంపీ రఘునందన్ రావు




లోకల్ గైడ్ /సంగారెడ్డి:ప్రజలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్



సూచించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ సురేష్ షెట్కర్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుతో కలిసి కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల పనుల పురోగతిని సమీక్షించారు. సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపడుతున్న పనుల్లో జాప్యాన్ని నివారించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అమృత్ పథకం కింద కొనసాగుతున్న పనులను వేగవంతం చేయడంతో పాటు కొత్తగా ఏర్పడిన కోహిర్ మున్సిపాలిటీకి అవసరమైన తాగునీటి కనెక్షన్ల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.రోడ్లు మరియు భవనాల శాఖ, జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనుల్లో ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. పీఎం స్వనిధి పథకం కింద అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేసి, డ్రోన్ సాంకేతికత వినియోగంపై అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు డ్రోన్లు అందించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద చెరువుల సుందరీకరణ పనులను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు నారింజవాగు సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులను పారదర్శకంగా, సమర్థవంతంగా వినియోగిస్తూ అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని సూచించారు.ముత్తంగి నుంచి సంగారెడ్డి చౌరస్తా వరకు జాతీయ రహదారి పనులు ఆలస్యం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను ఆదేశించారు. పెద్దాపూర్ రోడ్డు పనులు పెండింగ్‌లో ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి--పటాన్‌చెరు మార్గంలో అవసరమైన రహదారి అభివృద్ధి పనులకు సీఆర్‌ఎఫ్ కింద ప్రతిపాదనలు పంపాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు.పీఎం కుసుం, పీఎం సూర్యఘర్ యోజన పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించి రైతులు, ప్రజలు సౌర విద్యుత్ వినియోగం వైపు ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టరేట్ భవనంలో కూడా సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్‌కు సూచించారు.జిల్లాకు మంజూరైన 12 ఆహార ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. సంగారెడ్డి- పటాన్చెరు రింగ్ రోడ్డు పరిసర ప్రాంతంలో ఆధునిక చేపల మార్కెట్ ఏర్పాటు కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్యలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి జిల్లా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తండాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కార్యాలయాలు, నివాస మరియు వాణిజ్య భవనాలలో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ వ్యవస్థల ఏర్పాటుపై విస్తృత అవగాహన కల్పించి ప్రోత్సహిస్తామని చెప్పారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఓ జ్యోతి, జిల్లా స్థాయి అధికారులు, జాతీయ రహదారుల సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, దిశా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సమగ్ర సవరణలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

### జూన్ 25 నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -2026 ప్రారంభం



లోకల్ గైడ్/ సంగారెడ్డి:భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=)-2026 కార్యక్రమం జూన్ 25, 2026 నుంచి జిల్లాలో ప్రారంభం కానుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు.ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగాపారదర్శకంగా రూపొందించేందు కు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడం, ఓటరు జాబితాలోని తప్పులను సరిదిద్దడం, మార్పులు, చేర్పులు, తొలగింపులను పారదర్శకంగా నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.జూన్ 25 నుంచి జూలై 24, 2026 వరకు జిల్లాలో ఇంటింటి సర్వే (ఎన్యూమరేషన్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు (దీూలు) ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని, ప్రజలు వారికి అవసరమైన సమాచారం అందించి సహకరించాలని కోరారు.

### -2026 కార్యక్రమ షెడ్యూల్

ఇంటింటి సర్వే / ఎన్యూమరేషన్: జూన్ 25 నుంచి జూలై 24, 2026 వరకు ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ: జూలై 31, 2026 క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ: జూలై 31 నుంచి ఆగస్టు 30, 2026 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం: సెప్టెంబర్ 28, 2026 వరకు తుది ఓటరు జాబితా ప్రచురణ: అక్టోబర్ 1, 2026 జిల్లాలోని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువత తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూసుకోవాలని సూచించారు.ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, దానిని ఖచ్చితంగా రూపొందించడంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమ బూత్ స్థాయి అధికారులకు అవసరమైన వివరాలు అందించాలని కోరారు.

## కుమార్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్24(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గం ఖాజీపేట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గడ్డం కుమార్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడి చని పోవడం జరిగింది అన్నారు.బుధవారం మృతుడు కుమార్ గౌడ్ పార్థీహ దేహాన్ని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుమార్ గౌడ్ భార్య లత ,కొడుకు సిద్దార్థ మోకుదెబ్బ రమేష్ గౌడ్ పరామర్శించడం జరిగింది అన్నారు.ఈకార్యక్రమంలో రాంపూర్ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం వీరాంజనేయులు గౌడ్,బండి రాజు గౌడ్,గడ్డం శ్రీ ధర్ గౌడ్,గడ్డం రాజు గౌడ్,జనగాం రాజు గౌడ్,మోడెం భీమన్న గౌడ్, బండి రాజు గౌడ్,బండి చిన్న రాజు గౌడ్,గౌడ్,గడ్డం సుధాకర్ గౌడ్,మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో విషాదం. కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్





లోకల్ గైడ్ /సంగారెడ్డి:సంగారెడ్డి జిల్లా,కొండాపూర్ మండల, గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగయ్య పెద్ద కుమారుడు క్రాంతి అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. క్రాంతి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, తీవ్ర శోకసంద్రంలో ఉన్న నాగయ్య ని ఓదార్చి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం క్రాంతి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , "క్రాంతి మరణ వార్త మాకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని అన్నారు.అలాగే నందికంది గ్రామంలో ఎమ్మెల్యే గురువుగారైన రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామచంద్రయ్య పరమపదించిన నేపథ్యంలో, వారి అంత్యక్రియల్లో కూడా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ సర్పంచ్ అమరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రుక్ముద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు విట్టల్, గోవర్ధన్ రెడ్డి, పరమానందం, శ్యామ్ రావు, సర్పంచ్ సతీష్, సత్యానందం, మహేష్, సర్పంచ్ మోహన్ గౌడ్, జగదీశ్వర్, శేఖర్, ఆంజనేయులు తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా... ఖమ్మంలో నేషనల్ మార్ట్..



( లోకల్ గైడ్' ఖమ్మం)ఖమ్మంలో అందుబాటులోకి నేషనల్ మార్ట్ హైపర్ మార్కెట్ సేవలుహైదరాబాద్ నగరంతో పోటీ పడుతున్న ఖమ్మంనేషనల్ మార్టిన్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రి తుమ్మల, ఎంపీ ఆర్ ఆర్, ఆర్ ప్రత్యేక ఆకర్షణగా మాజీ మిసెస్ ఇండియా,డాక్టర్ ఎం.ఏ. ఫర్వా...యాంకర్ రీతూ చౌదరి,, డిమాన్ పవన్ఖమ్మం వ్యాపార వాణిజ్య వస్త్ర వ్యాపార రంగాలలో ప్రజలకు సేవలు అందించడంలో హైదరాబాద్ నగరం తో ఖమ్మం పోటీ పడుతుందని, మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా ఖమ్మంలో నేషనల్ మార్ట్ హైపర్ మార్కెట్ సేవలు అందుబాటులోకి రావడం శుభప్రదమని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, మాజీ మిస్సెస్ ఇండియా, హైకోర్టు న్యాయవాది, ఫిట్ ఇండియా అంబాసిడర్ డాక్టర్ మొహమ్మద్ ఫర్వా, ప్రముఖ యాంకర్ రీతు చౌదరి, డిమాన్ పవన్ లు అన్నారు.. బుధవారం ఖమ్మం నగరంలో నూతన నేషనల్ మార్ట్ హైపర్ మార్కెట్ సేవల కేంద్రం వారి ప్రారంభించి మాట్లాడారు.. నాణ్యమైన మన్నిక కలిగిన ఆహార సముదాయ వస్తువులన్నీ ఒకే చోట లభించడం సంతోషదాయకమని వారన్నారు.. ఈ పోటీ ప్రపంచంలో అన్ని రకాల ఆహార సముదాయ వస్తువులు ఒకచోట లభ్యం కావడంతో సమయం ఆదా అవుతుందని వినియోగదారులకు సౌలభ్యానికి ఈ నేషనల్ మార్ట్ చిరునామాగా నిలుస్తుందని వారన్నారు. ప్రజలకు నాణ్యమైన షాపింగ్ అనుభూతిని అందించేందుకు నేషనల్ మార్ట్ సేవలు ఖమ్మం కేంద్రంలో ఏర్పాటు కావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. అనంతరం నేషనల్ మార్ట్ ప్రతినిధి శ్రీ రహా మాట్లాడుతూ, ఇది ఆల్-ఇన్-వన్ షాపింగ్ డెస్టినేషన్ అని, రూ.1,499 లేదా అంతకంటే ఎక్కువ షాపింగ్ చేసిన ప్రతి కస్టమర్‌కు ప్రతిరోజూ నిర్వహించే లక్కీ డ్రాలో పాల్గొనే అవకాశం ఉంటుందని, విజేతలు గోల్డ్ కాయిన్ గెలుచుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించు కోవాలని ఆయన కోరారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**

**జీడబ్ల్యూఎంసీ పరిధిలో అభివృద్ధి పనులు, నాలాల పూడికతీత, తాగునీటి సరఫరాపై సమీక్ష**



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్24(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు, ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా తాగునీటి సరఫరా జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జీడబ్ల్యూఎంసీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైన్ ల పూడికతీత తదితర అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టెండర్లు పూర్తయి పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లకు వెంటనే నోటీసులు జారీ చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పురోగతిలో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని ప్రధాన, ఉప డ్రైనేజీల పూడికతీత పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు.తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించిన కలెక్టర్, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ల ద్వారా తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. కొత్తగా కమర్షియల్ మరియు గృహ నల్లా కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత సమయంలో కనెక్షన్లు మంజూరు చేయాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ అంశాల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి నగర అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో బల్దియా ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈలు రవికుమార్, సంతోష్‌బాబు, మహేందర్, మాధవి, సంజయ్, డీఈలు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి బోనాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, చింతకుంట విజయ రమణారావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 24 (లోకల్ గైడ్ తెలంగాణ) సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలు బుధవారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా,ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పెద్దమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రజలకు అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ, బోనాల ఉత్సవాలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులతో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి తలపై బోనాలు ఎత్తుకొని ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించారు.డప్పు చప్పుళ్లు, గ్రామ వీధుల గుండా అమ్మవారి బోనాల ఊరేగింపు నిర్వహించగా ముదిరాజ్ కులస్తులు పెద్ద సంఖ్యలో కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల జై పెద్దమ్మ తల్లి నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.ఈ కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. పెద్దమ్మ తల్లి, పోచమ్మ తల్లి, కటాక్షంతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో ఉండాలని ఆకాంక్షించారు.అలాగే గ్రామంలో ఐకమత్యం, సామరస్యం పెంపొందించడంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యువత తమ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పదమూడవ వార్డు కౌన్సిలర్ సిద్ద తిరుపతి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుర్రాల మల్లేశం,ఉపాధ్యక్షులు చొప్పరి శ్రీనివాస్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ ఉస్తేం రవి, మాజీ కౌన్సిలర్, మాజీ ఎంపిటిసి కంకణాల ఆశాలు,గుర్రాల శ్రీనివాస్, కార్యదర్శి కంకణాల సతీష్, డైరెక్టర్ లు కంకణాల కనకయ్య, భూతగడ్డ కనకయ్య, ఉస్తేం లక్ష్మీనారాయణ, కంకణాల శ్రీనివాస్, పోచవేని రవి,డైరెక్టర్ లు మాజీ సంఘం డైరెక్టర్ ఉస్తేం రవి,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, కర్ణాకర్,చొప్పరి శ్రీనివాస్, చీకట్ల రాజయ్య, కంకణాల రాకేష్, ఉస్తేం శ్రీనివాస్, రెడ్డి సమ్మయ్య,కొలిపాక రమేష్, చొప్పరి రాయలింగం, గుర్రాల కిరణ్, చోక్కల్ల సాయికిరణ్ చొప్పరి వెంకటేష్,ముదిరాజ్ సంఘ నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి

ఘనంగా దరేష్ పురం శ్రీ పురం రేణుక ఎల్లమ్మ కళ్యాణం.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



లోకల్ గైడ్ . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి కనగల్ మండలం దర్వేశిపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి



కళ్యాణోత్సవం సందర్భంగా దేవాలయం నుంచి కళ్యాణ మండపం వరకు మేళతాళాల నడుమ పట్టు వస్త్రాలను తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు.అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ--జమదగ్ని మహర్షి కళ్యాణోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అమ్మవారిని ప్రార్థించారు.

# నల్గొండను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం.

**రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.. లోకల్ గైడ్ .నల్గొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.బుధవారం ఆయన కోటి 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ మరియు ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు.అంతేకాక 2 సిటీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పట్టణంలోని మహిళలు షాపింగ్, ఇతర అవసరాల కోసం రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సిటీ బస్సు సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఆస్పత్రికి చేరుకోవడానికి ఆటోలపై ఆధారపడాల్సి వచ్చేదని, ఇకపై వారు సిటీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని చెప్పారు.సిటీ బస్సు సర్వీసులు చెరువుగట్టు--ఎస్ఎల్‌బీసీ మార్గంతో పాటు ధరవేశి పురం నుంచి దుప్పలపల్లి వరకు నడిచేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపార .నల్గొండకు అదనంగా 30 బస్సులు కేటాయించడం జరిగిందని, 56 మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎస్ఎల్‌బీసీ వద్ద పెట్రోల్ పంపు, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్, రెస్టారెంట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. బస్టాండ్ విస్తరణలో భాగంగా కొత్త కౌంటర్లు, వెయిటింగ్ గార్డెన్, బాత్రూములు, టాయిలెట్లు, ఆధునిక ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పనుల కోసం అదనంగా రూ.5 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. పట్టణ అభివృద్ధికి రూ.83 కోట్ల రూపాయలతో తాగునీటి శుద్ధి (వాటర్ ఫిల్టర్) వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్ది మోడల్ సిటీగా రూపొందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కురిసిషా ఖాన్ ,మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక ఆర్థిక శాఖ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి,కార్పొరేటర్ కవిత, రమేష్, లైజన్ ఆఫీసర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం పదిలం వచ్చేది మళ్లీ గులాబీ రాజ్యమే మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.



(సత్తుపల్లి లోకల్ గైడ్ )ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు విచ్చేసిన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు ఖమ్మం జిల్లా ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాత, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) నాయకత్వంలోనే తెలంగాణ సమాజానికి శ్రీరామరక్ష అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. కేసీఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి, చావు నోట్లోకి వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, ఆయన కష్టం వల్లే తెలంగాణ సస్యశ్యామలమైందని గుర్తుచేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో జరిగిన అద్భుత ప్రగతి అంతా కేసీఆర్ దూరదృష్టి వల్లే సాధ్యమైందని ఆయన అన్నారు. రాబోయే తరాల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే ఇలాంటి ఉత్తమ నాయకుడిని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గతంలో ప్రజలు చేసిన చిన్న పొరపాటును సరిదిద్దుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అప్పుడే తీవ్ర వ్యతిరేకత మొదలైందని పువ్వాడ అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఐదేళ్ల కాలపరిమితిలో ఇప్పటికే రెండున్నర సంవత్సరాలు గడిచిపోయాయి. మిగిలిన కాలం త్వరలోనే ముగుస్తుంది. రాబోయే రెండేళ్లలో ఈ కాంగ్రెస్



ప్రభుత్వం పతనం కావడం ఖాయం అని ఆయన జోస్యం చెప్పారు. అప్పటివరకు ప్రజలు ఓపిక పట్టాలని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించి, ఖమ్మం కోటపై మళ్లీ గులాబీ జెండాను ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.గతంలో ఎన్నో పార్టీలకు అవకాశమిచ్చిన ఖమ్మం జిల్లా ప్రజలు, ఈసారి జిల్లాకు ఎంతో చేసిన కేసీఆర్ గారికి, బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ మద్దతుగా నిలవాలని, సత్తుపల్లి నియోజకవర్గంలో గులాబీ జెండాను రెపరెపలాడించాలని ఆయన కోరారు.

# ఎస్ సి న్యాయ శాస్త్ర పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి దుర్గాప్రసాద్**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ద్వారా 2025-26 సంవత్సరానికి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన న్యాయ శాస్త్ర పట్టభద్రులు శిక్షణ భృతి,న్యాయ శాస్త్ర గ్రంథాలు,ఫర్నిచర్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.39సంవత్సరాల లోపు న్యాయ శాస్త్ర పట్టభద్రులకు 3సంవత్సరాల పాటు న్యాయ పరిపాలనలో శిక్షణ నిమిత్తం జిల్లాలోని లా అధికారులకు అటాచ్ చేయడం జరుగుతుందని,శిక్షణ కాలంలో నెలకు 3వేల రూపాయల చొప్పున శిక్షణ భృతి,న్యాయ శాస్త్ర గ్రంథాలు,ఫర్నిచర్ కొనుగోలు నిమిత్తం ఒకసారి 50వేల అందించనున్నట్లు తెలిపారు.అర్హత గల న్యాయ శాస్త్ర పట్టభద్రులు ఆన్ లైన్ లో ఆఅలో జూలై 31సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని,అభ్యర్థులు భారత్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉండాలని,సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంత వాసులకు1లక్ష 50వేల రూపాయలు,పట్టణ ప్రాంతాల వారికి 2లక్షల రూపాయల ఆదాయం ఉన్నట్లు మీ సేవా ద్వారా జారీ చేయబడిన ఆదాయం,కుల ధ్రువీకరణ పత్రాలు,ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయాలని తెలిపారు.సంబంధిత దరఖాస్తు పత్రాలను సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా షెడ్యూల్డ్ కులాల శాఖ కార్యాలయంలో సమర్పించాలని,ఇతర వివరాలకు కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చని తెలిపారు.

# ఈ నెల 27 న మెగా జాబ్ మేళా

**ప్రెస్ మీట్ లో ఆర్ఎల్డి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్....వెల్లడి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్24(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ,నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27 న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ బుధవారం హనుమకొండ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ, ఈ నెల 27 న హనుమకొండ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవసాయాధారిత వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ మరియు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్, హెల్త్కేర్, బ్యాంకింగ్ తదితర రంగాలకు చెందిన 100కు పైగా ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని, వరంగల్, పరిసర జిల్లాల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ జాబ్ మేళాలో పాల్గొనడానికి ఎటువంటి రుసుము లేదని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), వరంగల్ ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న), మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ వెంకటనారాయణ, మాజీ ఎంపి కెప్టెన్ లక్ష్మీకాంతరావు, ఎమ్మెల్యేలు కెఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి తదితర ప్రముఖులు ప్రారంభించనున్నట్లు వివరించారు. అదేవిధంగా, అవినీతి రహిత సమాజ నిర్మాణ లక్ష్యంతో "లక్ష్యం కోసం లక్ష సైన్యం" కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా రిటైర్డ్ ఆర్మీ అధికారులు, మాజీ సైనికులు దేశభక్తి భావాలు కలిగిన యువతను సమీకరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో తను పోటీ చేస్తున్నట్లు ఇంతకుముందు లాగే అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు మద్దతు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ అధికార ప్రతినిధి గౌర బీరప్ప, వరంగల్ జిల్లా అధ్యక్షులు గడ్డం రాంప్రసాద్, యువజన విభాగం అధ్యక్షులు రాజ్ కుమార్ రెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బుల్లెట్ వెంకన్న, రాష్ట్ర కోశాధికారి గిరి కుందే, రాష్ట్ర కార్యదర్శి కోటి, ప్రధాన కార్యదర్శి నరసింహారావు తదితర టీఆర్ఎల్డీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో పై బూతు లెవల్ సమావేశం నిర్వహించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,

**సమావేశానికి హాజరైన బీూూ లు, సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు**




లోకల్ గైడ్ /సంగారెడ్డి :సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పై దీశ్రీూ లా సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని మోదీ ఏం చెబితే ఎన్నికల కమిషన్ అది చేస్తుంది రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే ఎన్నికల కమిషన్ కంట్రోల్ లో ఉంటుందికొన్ని రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీ సానుకూల ఓట్ల తొలగింపుతో బీజేపీకి అనుకూల ఫలితాలు వచ్చాయి అందుకే రాహుల్ గాంధీ అప్రమత్తమై ఈ మీటింగులు పెట్టుకోమన్నారుమన దేశంలో 543 ఎంపీ లలో 300 మంది కాంగ్రెస్ గెలిస్తేనే రాహుల్ ప్రధాని అవుతారుఇప్పుడు ప్రజల పక్షాన రాహుల్ గాంధీ పార్లమెంట్ లో కొట్లాడుతున్నారు కానీ రాహుల్ ప్రధాని వుతేనే ఈ ఓట్ల పంచాయతీ ఓడుస్తుందిరాహుల్ గాంధీ గెలిస్తే దుర్మార్గమైన పాలన ఆగిపోతుంది.మంచి పాలన మొదలవుతుంది కాంగ్రెస్ ఓట్లను తొలగించడానికి బీజేపీ చేస్తున్న కుట్రలను అడ్డుకోండి- సంగారెడ్డి నియోజకవర్గంలోని 282 మంది బి.ఎల్.ఏలు, ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేసిన జగ్గారెడ్డి- ఎమర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేసి "సర్" ప్రక్రియపై చర్చించిన జగ్గారెడ్డి- ఈనెల 25 నుండి జరిగే ఓటర్ల సవరణపై అందరూ అప్రమత్తంగా ఉండాలి. ఓటర్లకు భద్రత కల్పించాల్సిన బాధ్యత మీదే.- మళ్ళీ జూలై 6వ తేదీన ఈ విషయంపై లోతుగా చర్చిద్దాం"సర్" ప్రక్రియ ముగిసేవరకు 4 సార్లు సమావేశాలు ఏర్పాటు చేసుకుందాం- ప్రతీ మీటింగులోనూ బి.ఎల్. ఏ లు, ఇంచార్జ్ లు, గెలిచిన, ఓడిన సర్పంచ్ లు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు పాల్గొనాల్సిందే 282 మంది ఎశ్రీఖ లు, ఇంచార్జ్ లు ఫుల్ టైం కేటాయించాలి- మీకు ఇచ్చిన కార్డులు జాగ్రత్తగా కాపాడుకోండి. మీకు తగిన గుర్తింపు ఉంటుంది. మీ పని తీరు ఆధారంగానే ఈ గుర్తింపు ఉంటుందని మరవద్దు. ఈ సమావేశానికి హాజరైన డిసిసి అధ్యక్షురాలు, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల, పార్లమెంట్ ఇంచార్జ్ ప్రీతం, దయాకర్

# గోదాములుగా మార్చిన రైస్ మిల్లులు స్వాధీనం జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ కు గోదాములుగా మార్చి అందించిన రైస్ మిల్లులను



స్వాధీన పరుచుకుని సీల్ వేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ కు కేటాయించిన జిల్లాలోని హాజీపూర్ మండలంలోని రాజరాజేశ్వర మిల్, గోదాం,జయలక్ష్మి మిల్,సాయి మణికంఠ మిల్ లను మండల తహసిల్దార్ పుష్పలత,పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ,స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది సమక్షంలో ముందస్తుగా స్వాధీన పరచుకుని తాళం వేసి సీల్ వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఆసిఫాబాద్ పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో బుధవారం ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతు మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని,విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోను వాటి జోలికి పోరాదని సూచించారు.మంచి లక్ష్యాలతో చదువుపై దృష్టి సారించి,క్రమశిక్షణతో ముందుకు సాగాలని,మాదకద్రవ్యాల వినియోగం,కొనుగోలు,విక్రయం చట్టరీత్యా నేరమని వివరించారు.ఎవరైనా మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 112 ద్వారా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం డీఎస్పీ విద్యార్థులతో కలిసి పాఠశాల భోజనశాలలో భోజనం చేశారు.విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తు వారి విద్యాభ్యాసం,వసతి,భోజన సదుపాయాల గురించి తెలుసుకుని,కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,ఎస్ ఐ శ్రీకాంత్,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పొట్ట పైన దురద.. ఉపశమనమిలా..!





గర్భం ధరించాక శరీరంలో పలు మార్పులు చోటుచేసుకుంటాయి. కడుపులో బిడ్డ ఎదుగుతున్న కొద్దీ పొట్ట పెరగడం కూడా ఇందులో ఒకటి. అయితే ఇలా చర్మం సాగే క్రమంలో దురద పెట్టడం సహజం. అలాగని ఆ ప్రదేశంలో గోకడం వంటివి చేస్తే చర్మం గీరుకుపోయి మచ్చలు ఏర్పడతాయి. అందుకే పొట్ట పెరుగుతున్నా దురద రాకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..



జి శరీరం తేమను కోల్పోయినా దాని ప్రభావం చర్మంపై పడుతుంది. అది పొడిబారి దురద పెడుతుంటుంది. అందుకే గర్భిణిగా ఉన్నప్పుడు తగినన్ని నీళ్లు తాగడం మంచిది. ఫలితంగా చర్మం తేమగా ఉండి దురద సమస్య తగ్గే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. జి చర్మం పొడిబారకుండా చేయడంలో మాయిశ్చరైజర్ పాత్ర కూడా కీలకమే! అందుకే నిపుణుల సలహా మేరకు.. సువాసన రహిత మాయిశ్చరైజర్లను పొట్టకు అప్లై చేసుకోవడం మంచిది. జి గర్భిణిగా ఉన్న సమయంలో బిగుతుగా ఉండే దుస్తులు ధరించడం, వాటి రాపిడి వల్ల కూడా పొట్ట వద్ద చర్మం దురద పెడుతుంటుంది. అందుకే ఈ సమయంలో వదులుగా, శరీరానికి గాలి తగిలేలా ఉండే కాటన్ దుస్తులు ధరించడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా దురద పెట్టకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు.

జి కొంతమంది ఏ కాలంలోనైనా వేడి నీటితో స్నానం చేస్తుంటారు. దీనివల్ల కూడా చర్మం పొడిబారిపోయి దురద పెట్టే అవకాశాలు ఎక్కువ. అందుకే గోరువెచ్చటి నీళ్లను స్నానానికి ఉపయోగించడం మంచిదంటున్నారు. కావాలంటే ఇందులో కాస్త ఓట్‌మీల్ కలుపుకొన్నా దురద రాకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు.

జి అలాగే స్నానానికి ఉపయోగించే సబ్బులు, బాడీ వాష్‌లు.. గాఢత తక్కువగా ఉన్నవి, పరిమళభరితం కానివి ఎంచుకోవాలంటున్నారు నిపుణులు. జి పెరిగే పొట్టపై స్ట్రెచ్ మార్క్స్ పడకుండా, దురద పెట్టకుండా.. కొన్ని రకాల క్రీమ్స్, నూనెలు దోహదం చేస్తాయి. వాటిని నిపుణుల సలహా మేరకు వాడడం ఉత్తమం. జి పొట్ట పెరుగుతున్న కొద్దీ సాగుతున్న చర్మం దురద పెట్టకుండా ఉండాలంటే.. స్నానం చేశాక.. కాస్త కలబంద గుజ్జు లేదంటే కొబ్బరి నూనెను అప్లై చేసుకున్నా ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

**గమనిక:** గర్భిణులందరి చర్మతత్వాలు ఒకేలా ఉండాలని లేదు. కాబట్టి పొట్ట పెరిగే కొద్దీ దురద నుంచి ఉపశమనం పొందడానికి ఎలాంటి ఉత్పత్తి వాడాలన్నా ముందు నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. తద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు తలెత్తకుండా జాగ్రత్తపడచ్చు.

# కొంచెం రిస్క్ ఉన్నా.. లాభం రావాలంటే?



ఈక్విటీలలో థీమ్యాటిక్/సెక్టోరల్ ఫండ్స్ అన్నవి కొంచెం రిస్క్ ఉన్నా సరే, రాబడులు కూడా బలంగా ఉండాలని కోరుకునే వారికి అనుకూలంగా ఉంటాయి. ఇవి తాము ఎంపిక చేసుకున్న రంగాల్లో ఇన్వెస్ట్ చేస్తుంటాయి. ఈ విభాగంలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బిజినెస్ సైకిల్ ఫండ్ మాత్రం భిన్నమైన, మెరుగైన పనితీరుతో ఆకర్షిస్తోంది. ఇన్వెస్టర్లు దీర్ఘకాల లక్ష్యాల పెట్టుబడుల్లో కొంత మొత్తాన్ని వైవిధ్యం కోసం కేటాయించుకోవాలని భావించేట్టు అయితే.. ఈ ఫండ్‌ను పరిశీలించొచ్చు.

బిజినెస్ సైకిల్స్ అంటే.. కొన్ని వ్యాపారాలకు ఒక్కో సమయంలో డిమాండ్ బలంగా ఉంటుంది. ప్రస్తుతం మెటల్స్‌లో బంగారం, వెండి, అల్యూమినియం, రాగి ధరలు గణనీయంగా పెరగడం, ఈ రంగాల్లోని కంపెనీలు బలంగా లాభాలు ఆర్జించడం చూస్తూనే ఉన్నాం. ఇలాంటి సైకిల్స్‌ను ఈ ఫండ్ ముందే గుర్తించి ఇన్వెస్ట్ చేస్తుంటుంది. స్థూల ఆర్థిక పరిస్థితులకు (ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు, వృద్ధి గమనం, ద్రవ్య పరిస్థితులు, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు) అనుగుణంగా ప్రయోజనం పొందే రంగాలను, థీమ్యాటిక్ అవకాశాలను ముందే గుర్తించి, ఆయా రంగాల్లోని బలమైన కంపెనీల్లో పెట్టుబడులు పెడుతుంది. తద్వారా దీర్ఘకాలంలో ఇన్వెస్టర్ల పెట్టుబడులను వృద్ధి చేయడం ఈ పథకం ఉద్దేశం. పరిస్థితులకు అనుగుణంగా విదేశీ స్టాక్స్‌లోనూ ఇన్వెస్ట్ చేస్తుంది.


పోర్ట్‌ఫోలియో

ప్రస్తుతం ఈ పథకం నిర్వహణలో రూ.15,808 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. ఇందులో 97.88 శాతం మేర ఈక్విటీలకు కేటాయించగా, డెట్ సాధనాల్లో 0.75 శాతం, నగదు రూపంలో 1.37 శాతం కలిగి ఉంది. ఈక్విటీ పెట్టుబడులను గమనించగా.. లార్జ్‌క్యాప్స్ కంపెనీల్లో 73.54 శాతం, మిడ్‌క్యాప్ కంపెనీల్లో 9.6 శాతం, స్మాల్‌క్యాప్ కంపెనీల్లో 5.51 శాతం చొప్పున ఇన్వెస్ట్ చేసింది. పోర్ట్‌ఫోలియోలో మొత్తం 84 స్టాక్స్ ఉన్నాయి. రంగాల వారీ కేటాయింపులను పరిశీలిస్తే.. అత్యధికంగా 32.28 శాతం మేర బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగ కంపెనీలకు కేటాయించింది. ఆ తర్వాత ఇండస్ట్రియల్స్ కంపెనీల్లో 17.52 శాతం, కన్జ్యూమర్ డిస్క్రిషినరీ కంపెనీల్లో 12.90 శాతం చొప్పున ఇన్వెస్ట్ చేసింది

రాబడులు

ఈ పథకం 2021 జనవరిలో ప్రారంభమై.. ఐదేళ్ల ట్రాక్ రికార్డును పూర్తి చేసింది. ఈ పథకం ఆరంభంలో రూ.లక్ష ఇన్వెస్ట్ చేసి ఉంటే అది రూ.2.51లక్షలుగా మారి ఉండేది. ఐదేళ్లలోనూ ఏటా 20.56 శాతం చొప్పున ప్రతిఫలాన్ని అందించింది. ఇదే కాలంలో నిఫ్టీ 500 టీఆర్ఐ రాబడి 15.47 శాతమే ఉండడం గమనార్హం. ఏడాది కాలంలో పెట్టుబడులపై 18 శాతం రాబడిని అందించింది. ఇక మూడేళ్ల కాలంలో చూస్తే వార్షిక రాబడి 22.82 శాతంగా ఉంది. ఇక ఇదే విభాగంలో ఇతర పథకాలతో పోల్చితే ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బిజినెస్ సైకిల్ ఫండ్ ట్రాక్ రికార్డు పటిష్టంగా ఉంది. ఇన్వెస్టర్లు కనీసం రూ.100 నుంచి సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) రూపంలో ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. ఆరంభం నుంచి ఈ పథకంలో ప్రతి నెలా రూ.10,000 చొప్పున సిప్ రూపంలో ఇన్వెస్ట్ చేసి ఉంటే రూ.6.10 లక్షలు ఐదేళ్లలో రూ.9.74 లక్షలుగా మారి ఉండేది. అంటే ఏటా 18.47 కాంపౌండెడ్ రాబడి (సీఏజీఆర్)కి సమానం.

పెట్టుబడుల విధానం..



# మజిల్ మమ్మీ



మహిళలకు సంబంధించి సోషల్ మీడియాలో తాజా ట్రెండ్.. మజిల్ మమ్మీ. 'బాగా సన్నబడాలి... మెరుపు తీగలా కనిపించాలి' అనుకునే ట్రెండ్‌లు ఎన్నో వచ్చాయి. వాటికి భిన్నమైన ట్రెండ్ ఇది. వెల్నెస్ సంస్కృతికి సంబంధించిన పాత స్టీరియోటైప్‌లను తోసిరాజని మహిళల శక్తి, ఫిట్‌నెస్‌ను పునర్నిర్వచిస్తున్న ట్రెండ్ ఇది. గత ఫిట్‌నెస్ ట్రెండ్‌ల మాదిరిగా కాకుండా 'మజిల్ మమ్మీ' కండరాల అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి పెడుతుంది. ఈ ట్రెండ్ ప్రధాన సందేశం...బలం బలంలాగే కనిపించాలి. బరువు తగ్గడం మాత్రమే ఫిట్‌నెస్ కాదు. స్త్రీలు సన్నగా కనిపించాలి, బరువులు ఎత్తవద్దు, స్ట్రెంత్ ట్రెఎ?నింగ్ మనకు సంబంధించింది కాదు, నాజూకుగా కనిపించాలంటే మజిల్ అక్కర్లేదు...ఇలాంటి సంప్రదాయ సౌందర్య ప్రమాణాలను నేటి తరం మహిళలలో చాలామంది తిరస్కరిస్తున్నారు. కండరాలపై దృష్టి సారించే ఈ ఫిట్‌నెస్ ట్రెండ్ ఊపందుకోవడానికి మరో ప్రధాన కారణం...దీర్ఘకాలిక ఆరోగ్యం గురించి అవగాహన పెరగడం. మెరుగైన ఎముక సాంద్రత(బోన్ డెన్సిటీ), హార్మోన్ల సమతుల్యత...మొదలైవాటికి ప్రాధాన్యతన పెరిగింది. టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్‌లాంటప్లాట్‌ఫామ్‌లలో 'మజిల్ మమ్మీ' ట్రెండ్ ఎక్కువగా కనిపిస్తోంది. 'అసలు సిసలు ఫిట్‌నెస్ అంటే ఏమిటి?' అనే కాప్షన్‌తో జనాదరణ పొందిన డెడ్‌లిఫ్ట్‌లు, స్క్వాట్‌లు, రెసిస్టెంట్స్ వర్క్‌కు సంబధించిన వీడియో క్లిప్‌లకు, ఆఫ్‌బీట్ మ్యూజిక్, జోక్స్ జోడించి పోస్ట్ చేస్తున్నారు.

# ప్రొటీన్లతో అలసట మాయం!





ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులతో క్షణం తీరిక ఉండదు. మరోవైపు ఆఫీసులో ఒత్తిడి, అలసటతో సతమతమవుతాం. ఇలాంటి బిజీ లైఫ్‌స్టైల్‌తో ఎదురయ్యే అలసటను దూరం చేసుకొని చురుగ్గా మారాలంటే ప్రొటీన్లు నిండిన ఆహార పదార్థాలను రోజువారీ డైట్‌లో చేర్చుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

నట్స్

ప్రొటీన్లతో నిండిన బాదంపప్పు, పిస్తా, అక్రోట్.. వంటి గింజలను ప్రతిరోజూ మితంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయట. సలాడ్లు, ఉడికించిన కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

పాలు, పాల పదార్థాలు

కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాలు, పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు అదుపులో ఉంచడానికీ తోడ్పడతాయట. ఈ క్రమంలో తక్కువ కొవ్వులుండే పాల పదార్థాలను తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు.





**సోయాబీన్స్**

సోయాబీన్స్‌లో ప్రొటీన్ల మోతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. అయితే ఇవి కొంతమందికి పడకపోవచ్చు. అలాంటి వారు వీటిని తీసుకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.

ఇవి కూడా!

జి బఠాణీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది. జి చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి. జి మాంసాహారంలోనూ ప్రొటీన్లు మెండుగా ఉంటాయి. అయితే వీటిలో కొవ్వులు కూడా ఎక్కువగా ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలంటున్నారు నిపుణులు. జి కోడిగుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది. కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్న వారు, గుండెజబ్బులు.. వంటి సమస్యలున్న వారు డాక్టర్ సలహా తీసుకున్న తర్వాతే వీటిని ఆహారంలో చేర్చుకోవాలి



# కొత్త ఉద్యోగాలకు మీరెంత సిద్ధం?

ఇటీవలి కాలంలో ఉద్యోగ ప్రపంచం ముఖచిత్రం పూర్తిగా మార్చుకుంది. డిగ్రీ ఉందా లేదా అనే దానికంటే మీ నైపుణ్యాలు ఏమిటి? మీరు ఏం చేయగలరు? ఎంత వేగంగా కొత్తవి నేర్చుకోగలరు? వీటినే పరిశీలిస్తున్నారు. అందువల్ల ఉద్యోగాలు ఆశించేవారు డిగ్రీలతో పాటు నైపుణ్యాలూ పెంచుకుంటేనే పోటీలో ముందుంటారు.

కాలేజీల్లో చెప్పే సిలబస్‌కీ, సంస్థలు/పరిశ్రమలకు కావలసిన నైపుణ్యాలకూ మధ్య పెద్ద అంతరం ఉంది. ఆ ఖాళీని పూడ్చాల్సింది విద్యా సంస్థలు కాదు, విద్యార్థే. డిజిటల్ యుగంలో 'లెర్నింగ్ ఎజిలిటీ' అంటే నేర్చుకుంటూ ముందుకెళ్లే సామర్థ్యం, మీ డిగ్రీ కంటే విలువైన ఆస్తి. రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ లాంటి టెక్నాలజీలతో ఉద్యోగాలు పోతాయన్న భయం చాలా మందిలో ఉంది. కానీ కొన్ని ఉద్యోగాలు మాయమవుతున్నా, కొత్త తరహా కొలువులూ పుట్టుకొస్తున్నాయి. ఐటీ మాత్రమే కాదు.. హెల్త్‌కేర్, ఫైనాన్స్, మార్కెటింగ్, ఎనర్జీ, అగ్రికల్చర్ ప్రతి రంగంలోనూ టెక్నాలజీ కలవడం వల్ల కొత్త ఉద్యోగాలు తయారవుతున్నాయి. ఉదాహరణకు ఏఐ టూల్స్‌ను అర్థం చేసుకునే హెచ్‌ఆర్ ప్రొఫెషనల్స్, క్లైమేట్ రిస్క్ అనలిస్టులు, డిజిటల్ కన్సల్టెంట్లు ప్రస్తుతం డిమాండ్‌లో ఉన్న ఉద్యోగాలు.

కోడింగ్ కథ ముగిసినట్లేనా?

ఇప్పుడు చాలా మంది విద్యార్థుల్లో ఉన్న సందేహం.. 'చాట్‌జీపీటీ లాంటి లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ కోడ్ కూడా రాస్తున్నాయి కదా, ప్రోగ్రామింగ్ ఉద్యోగాలు ఉంటాయా?' ఈ భయం సహజమే. రొటీన్‌గా చేసే కోడ్ రాయడం, టెంప్లేట్‌లపై ఆధారపడే పనులు చాలా వరకు ఆటోమేట్ అవుతున్నాయి. ఒకప్పుడు జూనియర్ డెవలపర్లు కొన్ని రోజుల పాటు చేసే పనిని ఇప్పుడు కొన్ని సెకన్లలో ఏఐ చేస్తోంది. కానీ దీని అర్థం కోడింగ్ అవసరం ఉండదని కాదు. 'ఎలా కోడ్ టైప్ చేయాలి' అన్న దానికంటే 'ఏ సమస్యకు ఏ కోడ్ అవసరం' అన్న ఆలోచనకే ఇప్పుడు విలువ పెరిగింది.


ఆలోచనలదే పైచేయి

ఎల్‌ఎల్‌ఎంలు మీరు చెప్పినదాన్ని అనుసరిస్తాయి, కానీ ఏ సమస్య ముఖ్యమో, దానికి సరైన పరిష్కారం ఏదో నిర్ణయించలేవు. ఒక సిస్టమ్ డిజైన్ చేయడం, డేటా అర్థం చేసుకోవడం, తప్పు జరిగితే కారణం గుర్తించడం, రియల్ వరల్డ్ పరిమితులను కోడ్‌లోకి తీసుకురావడం ఇవన్నీ ఇంకా మానవ ఆలోచన మీదే ఆధారపడి ఉన్నాయి. హెల్త్‌కేర్, ఫైనాన్స్, గవర్నెన్స్ లాంటి రంగాల్లో ఒక చిన్న కోడ్ తప్పిదం పెద్ద నష్టానికి దారి తీస్తుంది. అక్కడ 'కోడ్ రాసింది ఎవరు' కంటే 'కోడ్‌ని అర్థం చేసుకున్నది ఎవరు' అన్నదే కీలకం. అందుకే కోడ్ రాయగలవాళ్ల కంటే కోడ్‌ను ఆలోచించి, రూపొందించ గలవాళ్లకు డిమాండ్ పెరుగుతోంది.

అన్ని వృత్తుల వారికీ..

ఈ రోజుల్లో బేసిక్ కోడింగ్ ప్రతి ఒక్కరికీ అవసరమైన జీవన నైపుణ్యంగా మారింది. కోడింగ్ నేర్చుకోవడం అంటే అందరూ సాఫ్ట్‌వేర్ డెవలపర్లు కావాలని కాదు. సమస్యను చిన్న భాగాలు చేయడం, తర్కబద్ధంగా ఆలోచించడం, సాంకేతికత ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకోవడం ఇదంతా కోడింగ్ ద్వారా వస్తుంది. ఎక్సెల్‌లో ఆటోమేషన్ చేయడం, డేటాను విశ్లేషించడం, ఏఐ టూల్స్‌ని న రి గా ఉపయోగించడం ఇవన్నీ బేసిక్ కోడింగ్ అవగాహనతోనే సాధ్యం. రేపటి ప్రపంచంలో కోడ్ రాయనివాళ్లు కూడా కోడ్ అర్థం చేసుకునే వారిగా మారాలి. అదే కెరియర్ భద్రతకు నిజమైన పునాది.

ఉ చి త



కాలేజీలో ఎలా సిద్ధపడాలి?

మొదటి, రెండో సంవత్సరాలు మీ పునాది ఏర్పరచుకునే కాలం. పాఠ్యపుస్తకాలకే పరిమితం కావద్దు. కోర్సెరా, ఎడ్‌ఎక్స్, స్వయం లాంటి వేదికల్లో కోర్సులు నేర్చుకోండి. ప్రాథమిక డేటా అనలిటిక్స్, ఏఐ టూల్స్ ఎలా పనిచేస్తాయో అర్థం చేసుకోండి.

లింక్డ్‌ఇన్‌లో ఒక మంచి ప్రొఫెషనల్ ప్రొఫైల్ తయారుచేసుకుని, ఆసక్తి ఉన్న రంగాలను ఫాలో అవ్వండి.

మూడో, నాలుగో సంవత్సరాలకు వచ్చేసరికి సిద్ధాంతం (థియరీ) నుంచి ఆచరణకు వెళ్లాలి. ఇంటర్న్‌షిప్పులు, లైవ్ ప్రాజెక్టులు అందిపుచ్చుకోవడానికి ప్రయత్నించండి.

మీ పని పటిమను చూపించేలా ఒక 'పోర్ట్‌ఫోలియో ఆఫ్ ప్రూఫ్' తయారు చేసుకోండి. మీరు చేసిన ప్రాజెక్టులు, బ్లాగ్ పోస్టులు, కేస్ స్టడీలు, ఫ్రీలాన్స్ పనులు ఏవైనా సరే ఇందులో చేర్చండి.

హ్యాకథాన్లు, బిజినెస్ ప్లాన్ పోటీలు మీ సమస్యా పరిష్కార సామర్థ్యాన్ని పెంచుతాయి.

సర్టిఫికేషన్లు, నానో డిగ్రీల ద్వారా నిరంతరం స్కిల్స్ అప్‌డేట్ చేసుకుంటూ ఉండండి. ఇంజినీరింగ్ విద్యార్థులకే కాదు. బీకామ్, బీఏ, బీఎస్సీ, ఎంబీఏ లాంటి కోర్సులు చదువుతున్నవారికీ ఇదే వర్తిస్తుంది.

బీకామ్, ఎంబీఏ విద్యార్థులు ఎక్సెల్, పవర్ బీఐ, ఫిన్‌టెక్, జీఎస్టీ టూల్స్ నేర్చుకోవాలి.

ఆర్ట్స్ విద్యార్థులు డిజిటల్ కంటెంట్, యూఎక్స్ రిసెర్చ్, డేటా ఆధారిత స్టోరీ టెల్లింగ్ వైపు చూడవచ్చు.

అగ్రికల్చర్ విద్యార్థులు అగ్రి-టెక్, ప్రెసిషన్ ఫార్మింగ్, ఫుడ్ టెక్నాలజీని కలపాలి.

మెడికల్ నేపథ్యం ఉన్నవారు హెల్త్ ఇన్ఫర్మేటిక్స్, పబ్లిక్ హెల్త్ అనాలిసిస్ లాంటి రంగాల్లోకి వెళ్లవచ్చు.

ఏ స్ట్రీమ్ అయినా సరే, డిజిటల్ సాధనాలపై ప్రాథమిక అవగాహన మాత్రం తప్పనిసరి అని గుర్తుంచు కోవాలి.

## సస్టైనబిలిటీ

ఈ మాట ఇప్పుడు కేవలం ట్రెండ్ కాదు, అవసరం. రెన్యూవబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, స్మార్ట్ సిటీస్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోంది. ఈ ప్రభావంతో పర్యావరణ ఇంజినీర్లు, సస్టైనబిలిటీ మేనేజర్లు, సోలార్ టెక్నీషియన్లకు అవకాశాలు పెరుగుతున్నాయి. అలాగే హెల్త్‌టెక్ రంగం వేగంగా విస్తరిస్తోంది. టెలి మెడిసిన్, హెల్త్ ఇన్ఫర్మేటిక్స్, మెడికల్ డేటా అనాలిసిస్, ఫార్మా రిసెర్చ్ లాంటి విభాగాల్లో కొత్త ఉద్యోగాలూ వస్తున్నాయి. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరో కీలక రంగం. క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ లాంటి నైపుణ్యాలున్నవారికి డిమాండ్ తగ్గడం లేదు. భారత్‌లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జీసీసీ)లు డిజిటల్ మార్కెటింగ్, డేటా అనలిటిక్స్, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ రంగాల్లో పెద్ద ఎత్తున నియామకాలు చేస్తున్నాయి. కానీ ఇవన్నీ మన సంప్రదాయ సిలబస్‌లో పూర్తిగా ఉండవు. అందుకే మీ కెరియర్ మ్యాప్ మీరే రూపొందించుకోవాలి.

# షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి మొదటి ఆరంభం.
ప్రాజెక్టు కోసం 1510 ఎకరాల భూ సేకరణ అవుతుంది.
త్వరలోనే భూ సర్వే తదుపరి నోటిఫికేషన్ విడుదల.
రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, వెంకట చారి. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ స్థలం వద్ద ఇరు జిల్లాల అధికారులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకుల హాజరు.
కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన రైతాంగం, స్థానిక ప్రజలు.



లోకల్ గైడ్, జిల్లేడు చౌదరి గూడెం.లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంత రైతుల ప్రయోజనాలే కాకుండా పరిగి, వికారాబాద్, కొడంగల్ ప్రాంతాలు సైతం శాస్య శామలం అవుతాయని ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, రామ్మోహన్ రెడ్డిలు అన్నారు. బుధవారం చౌదరిగూడెం మండలం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ఏర్పాటు చేయబోయే స్థలంలో పెద్ద ఎత్తున మొదటి సభను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రక్రియలో భాగంగా 587 కోట్ల రూపాయలు భూసేకరణ కోసం కేటాయించి నిధులు విడుదల చేయడం ప్రభుత్వం భూసేకరణకు మేము జారీ చేసిన నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, వికారాబాద్ అదనపు కలెక్టర్ వెంకట చారి అదేవిధంగా పునరావాసం మరియు పునర్నిర్మాణం శాఖ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఇరిగేషన్ ఈఈ దయానంద్, ఆయా జిల్లాల ఎడి సర్వే అధికారులు, షాద్ నగర్ ఆర్ డి ఓ ఎన్ ఆర్ సరిత తదితర అధికారులతో పాటు స్థానిక రైతాంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు. రంగారెడ్డి వికారాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు స్థల పరిశీలన కోసం మొదటిసారి రావడంతో స్థానిక రైతాంగం పెద్ద ఎత్తున స్వాగతం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోపాటు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో పాటు పార్టీ ముఖ్య నేతలు, అధికారులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు ఈ సభలో ప్రాజెక్టు ముఖ్యమైన వివరాలను రైతాంగానికి ప్రజాప్రతినిధులకు ప్రజలకు వివరించారు. రిజర్వాయర్ నిర్మాణానికి 1510 ఎకరాల భూసేకరణ ఉంటుందని, కాలువలు ఇతర అవసరాల నిమిత్తం వాటికి వేరే భూమి అవసరం అవుతుందని తెలిపారు. 1510 ఎకరాల భూసేకరణలో షాద్ నగర్ నియోజకవర్గంలోని పద్మారం తదితర గ్రామాలలో 278.35 ఎకరాల భూమిని భూసేకరణ కోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పరిగి నియోజకవర్గంలోని సైదుపల్లిలో అత్యధికంగా 800 పైచిలుకు ఎకరాల భూమి అవసరం అవుతుందని అదేవిధంగా కుల్కచర్ల మండలంలోని అల్లాపూర్ వద్ద 83. 31 ఎకరాల భూమి అవసరం ఉంటుందని తెలిపారు. సంబంధిత రైతంగం ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించాలని తెలిపారు. కొంతమంది రైతుల త్యాగాలతో వేలాది మంది రైతాంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి కొందరి రైతుల త్యాగం అవసరం ఉందని వారు పేర్కొన్నారు. సహకరించిన ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం పరిహారం అందజేస్తుందని తెలిపారు.ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిన అనంతరం నేడు అధికారుల రాకతో మొదటి అడుగు పడిందని సంతోషం వ్యక్తం చేశారు. లక్ష్మీదేవి పల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతులను నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడారు. కుర్చీ వేసుకుని లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును కడతానని గొప్పలు చెప్పిన కేసీఆర్ ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని, ఉత్తర తెలంగాణలో కాళేశ్వరం నిర్మించుకొని ఈ ప్రాంత ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీశారని వారు పేర్కొన్నారు. కుర్చీ వేసుకుని కడతామని శపదాలు పలికిన కేసీఆర్ కుర్చీని లాగి ఇప్పుడు అదే కుర్చీ వేసుకొని తాము ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల సూచనలు పెడచెవిన పెట్టి ఈ ప్రాంతాన్ని నిర్మానుషం చేశారని తెలిపారు. కరివేన ఉదండాపూర్ ద్వారా 6వ లిఫ్ట్ అయిన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం త్వరలోనే పూర్తి పనులు చేపట్టే అవకాశాలు ఉన్నాయని అన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం తామిద్దరం ఎమ్మెల్యేలం ఎంతో కష్టపడ్డామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా మంత్రులు, అదేవిధంగా ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులతో ఎన్నోసార్లు తాము తిరగవలసి వచ్చిందని, పట్టు వదలకుండా పలు సందర్భాలలో విసిగించి మరి ఈ పనులు సాధించుకోవడం జరిగిందని ఇప్పుడు అదంతా గుర్తు చేసుకుంటే ఎలాగో ఉంటుందని అన్నారు. చరిత్ర మర్చిపోని రోజు ఇదని ఇక్కడ నీరు పారేవరకు ఇద్దరం ఎమ్మెల్యేలం నిద్రపోమని ప్రజలతో అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు తాగుడు తప్ప మా ప్రాంత అభివృద్ధి తెలియదని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘాటుగా విమర్శించారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని ఉద్దేశపూర్వకంగానే కెసిఆర్ ఆనాడు పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేశారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో లక్ష్మీదేవి పల్లి పేరు ఎత్తున ఉందని చెప్పారు కానీ లక్ష్మీదేవి పల్లి భూములు ఒక్క ఎకరా కూడా పోవడం లేదని పద్మారం దాని పరిసర గ్రామాల భూములు పోతున్నాయని ఇది కేసీఆర్ అవగాహన రహిత్యానికి నిదర్శనమని శంకర్ అన్నారు. ఉన్నతాధికారుల సూచనలను పట్టించుకోకుండా ఏకచిత్రాధిపత్యంతో ఎమ్మెల్యేల, మంత్రుల మాటలు వినకుండా ఫామ్ హౌస్ కు పరిమితమై ఉత్తర తెలంగాణ అభివృద్ధి కోసం కాలేశ్వరం చేపట్టారని అన్నారు. ప్రాణహిత చేవెళ్లను రద్దుచేసి కాలేశ్వరానికి నిధులు మళ్లించి ఈ ప్రాంతానికి తీరని ఘోష మిగిల్చారని కెసిఆర్ చేసిన అన్యాయంపై రైతాంగం ప్రశ్నించాలని అన్నారు. ఇలాంటి నీటి వసతి లేని ఈ నియోజకవర్గంలో లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ఏర్పాటయితే చరిత్ర మర్చిపోని రోజులు మిగిలి ఉంటాయని అన్నారు. భూ నిర్వాసితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లేడు చౌదరి గూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్, కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సీనియర్ నేతలు దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, చలివేంద్రం పల్లి రాజు, పద్మారం వెంకటేష్, లక్ష్మీకాంత్ రెడ్డి, షాద్ నగర్ నాయకులు రఘునాయక్, తిరుపతి రెడ్డి, శ్రీను నాయక్, బాదేపల్లి సిద్ధార్థ, బాలరాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, సుదర్శన్ గౌడ్, అశోక్, పిట్టల రజిత, ఆయా గ్రామాల ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## దక్షిణ తెలంగాణకు వరంగా మారనున్న రిజర్వాయర్ ప్రాజెక్టు -- 4 లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

దక్షిణ తెలంగాణలో వ్యవసాయాభివృద్ధికి, తాగునీటి సమస్యల పరిష్కారానికి కీలకంగా భావిస్తున్న రిజర్వాయర్ ప్రాజెక్టుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత పరిగి, వికారాబాద్, తాండూర్, రంగారెడ్డి, చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లోని రైతాంగానికి భారీ ప్రయోజనం చేకూరనుంది.ప్రాజెక్టు ద్వారా దాదాపు 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు, ఆయా ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి కొరతకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజాప్రతినిధులు తెలిపారు. దీంతో వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుని, రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాజెక్టు కోసం చేస్తున్న కృషికి ఫలితం దక్కిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో అధికారిక ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయని వెల్లడించారు. అలాగే రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లకు భూసేకరణ, ఇతర ప్రక్రియలను వేగవంతం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఇదిలా ఉండగా, ప్రాజెక్టు అమలు దిశగా అధికారులు ఇప్పటికే చర్యలు ప్రారంభించారు. చీఫ్ ఇంజినీర్లు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించి, సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. స్థానిక మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భూసేకరణ, సర్వే పనులకు అధికారికంగా శ్రీకారం చుట్టినట్లు అధికారులు తెలిపారు.ప్రాజెక్టు అమలుతో దక్షిణ తెలంగాణలో నీటి వనరుల అభివృద్ధికి కొత్త ఊపు రానుందని, రైతులు, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరనున్నాయని స్థానిక ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.లక్ష్మీ దేవీపల్లి ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంతం శాస్యశామలమవుతుంది.



## ఖమేనీ అంత్యక్రియలకు ప్రధాని మోదీకి ఆహ్వానం

ఢిల్లీ: వచ్చే నెల(జులై)లో జరగనున్న అయాతొల్లా ఖమేనీ అంత్యక్రియలకు ప్రధాని నరేంద్ర మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ఆహ్వానించారు.మంగళవారం న్యూఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయం ఈ అధికారిక ఆహ్వానాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖకు పంపింది. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో 86 ఏళ్ల ఇరాన్ సుప్రీం లీడర్ అయాతొల్లా ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో మషాద్‌లో ఖమేనీ అంత్యక్రియలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి రావాలని మోదీని ఇరాన్ అధ్యక్షుడు ఆహ్వానించారు. జులై 9న ఖమేనీ అంత్యక్రియలు జరగనున్నాయి. 4వ తేదీ నుంచి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. అంత్యక్రియల కార్యక్రమాలు జూలై 4న టెహ్రాన్‌లో ప్రారంభమై.. జూలై 9న ఖమేనీ స్వగ్రామమైన మషాద్‌లో ఆయన ఖననంతో ముగుస్తాయి. అధ్యక్షుడు పెజెష్కియాన్ తరపున అధికారిక ఆహ్వానాలు అందుకున్న ప్రపంచ నాయకులలో పీఎం మోదీతో పాటు చైనా, రష్యా, ఖతార్, ఫ్రాన్స్ , పాకిస్తాన్ దేశాల నేతలు ఉన్నారు. పాకిస్తాన్ ప్రతినిధి బృందం ఖమేనీ అంత్యక్రియలకు హాజరవుతుందని పాక్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ శుక్రవారం ప్రకటించారు. న్యూఢిల్లీలోని వర్గాల సమాచారం ప్రకారం.. ఈ అధికారిక అంత్యక్రియల కార్యక్రమానికి భారతదేశం తరపున ఎవరు ప్రాతినిధ్యం వహించాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. భారత్.. మార్చి 5న ఖమేనీ మృతికి అధికారికంగా సంతాపం తెలిపింది. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి న్యూఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయాన్ని సందర్శించి అధికారిక సంతాప పుస్తకంలో సంతకం చేశారు. ప్రధాని మోదీ చివరిసారిగా మే 2016లో ఇరాన్‌లో అధికారిక ద్వైపాక్షిక పర్యటన చేశారు. ఆ సమయంలో చాబహార్ రేవు అభివృద్ధికి త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేయడానికి ఆయన ఖమేనీ, అప్పటి అధ్యక్షుడు హసన్ రౌహానీలతో సమావేశమయ్యారు. రెండేళ్ల తర్వాత, ఫిబ్రవరి 2018లో పీఎం మోదీ ఆహ్వానం మేరకు అధ్యక్షుడు రౌహానీ భారత్‌లో న్యూఢిల్లీ, హైదరాబాద్‌లను సందర్శించారు. మోదీ, పెజెష్కియాన్ చివరిసారిగా అక్టోబర్ 2024లో రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా సమావేశమయ్యారు. ఆ సమయంలో పీఎం మోదీ, పెజెష్కియాన్‌ను భారత్‌ను సందర్శించాల్సిందిగా ఆహ్వానించారు.

## 'బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని మరోసారి తేలిపోయింది'

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంలో స్కాములు తప్ప స్కీములు లేవని.. కుసుమ్ పథకంలో వెయ్యి కోట్ల స్కామ్ చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఇందులో కొంతమంది పెద్దల పేర్లు వినపడుతున్నాయి.. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. "పీసీసీ చీఫ్‌కు ఎసరు పెడుతున్నారు. ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారు. రైతుబంధుకు వీళ్ళ ఇచ్చిన నిధుల కంటే ప్రచారానికి ఎక్కువ ఖర్చు పెట్టారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని మరోసారి తేలిపోయింది. వారం రోజులు తిట్టుకుని ఇప్పుడు డ్యూయెట్లు పాడుతున్నారు. బీఆర్ఎస్ రాదనే కాంగ్రెస్ వాళ్లు.. కేటీఆర్ పర్యటనలకు ఎందుకు భయపడుతున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీఎం పీఏగా పని చేస్తున్నారా...?. తెలంగాణ హైబ్రిడ్ సీఎం మోదీ జట్టు అని ఖాయమైంది. రైతులకు 30 వేల కోట్లు ప్రభుత్వం బాకీ ఉంది. భట్టి శాఖలో జరుగుతున్న వెయ్యి కోట్ల అవినీతిపై విచారణ జరపాలి ..జాతీయ బ్యాంకును బ్లాక్ మెయిల్ చేసి భయపెడుతున్నారు. చంద్రబాబు,మోదీ ఆలోచనలతో పుట్టిన క్రాస్ బ్రీడ్ హైబ్రీడ్ సీఎం రాష్ట్రంలో ఉన్నారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తే కేంద్ర మంత్రి ఇతర కేంద్ర మంత్రులను కలిపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణలో కాదు.. దేశంలో ఎక్కడైనా పార్టీ ఆఫీసు పెట్టుకోవచ్చు. తెలంగాణ వచ్చినందుకు 11 రోజులు అన్నం తినలేదని పవన్ కల్యాణ్ చెప్పారు. వాళ్ళ శరీరం నిర్మాణం అయ్యింది తెలంగాణ తిండితో.. బీజేపీ, రేవంత్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అందరూ కలిసి అందుతున్న నాటకాలు. అందరూ కలిసి మ్యాచ్ ఫిక్స్ రాజకీయాలు చేస్తున్నారు" అంటూ జగదీశ్‌రెడ్డి ధ్వజమెత్తారు.

## జగన్ స్పైడర్ సినిమాలోని విలన్.. మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యలు

**అమరావతి,:** వైసీపీ అధినేత జగన్ మనస్తత్వంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఏ ఇద్దరు నేతలు కలిసి ప్రశాంతంగా ఉండటం జగన్‌కు అస్సలు ఇష్టం ఉండదని విమర్శించారు. జగన్ ప్రవర్తన చూస్తుంటే మహేశ్ బాబు 'స్పైడర్' సినిమాలోని విలన్ పాత్ర గుర్తుకొస్తోందని అన్నారు. సమాజంలో ఇబ్బందులు చూసి ఆనందించే సైకో విలన్ (ఎస్‌జే సూర్య క్యారెక్టర్) లా జగన్ ప్రవర్తన ఉన్నదని మండిపడ్డారు. కులాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడమే ఈ గొడ్డలి పార్టీ ఏకైక లక్ష్యమని తీవ్ర ఆరోపణలు చేశారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం ఫైళ్ల దగ్ధం కేసులో సీఐడీ దర్యాప్తు దాదాపు పూర్తి కావచ్చిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ భూములను, రికార్డులను మాయం చేసేందుకు అప్పట్లో జరిగిన ఈ భారీ కుట్రకు కారకులైన పెద్దల ముసుగులు త్వరలోనే తొలగిపోతాయని, బాధ్యులపై అత్యంత కఠినమైన లీగల్ చర్యలు ఉంటాయని స్పష్టంచేశారు. రాష్ట్రంలో త్వరలోనే అత్యంత పారదర్శకంగా 'భూముల రీ సర్వే 2.0' ప్రారంభించబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. వివాదాల్లో ఉన్న ప్రతి భూమిని లీగల్‌గా పరిష్కరించి రైతులకు భరోసా ఇస్తామన్నారు. ఏడాది కిందట జరిగిన దామినేడు భూ వ్యవహారాన్ని వైసీపీ నేతలు ఇప్పుడు ఉద్దేశపూర్వకంగానే తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. తిరుపతిలో కూటమి నిర్వహించిన బహిరంగ సభ సూపర్ సక్సెస్ కావడంతో ఓర్వలేక తనపై, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అక్కడ భూములు కొనుగోలు చేసిన వ్యక్తికి తమకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. తమపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై ఇప్పటికే లీగల్ కేసులు పెట్టామని అన్నారు.ద

## పాకిస్థాన్ గగనక్షేత్రంలోకి ప్రవేశించిన ఎయిర్ ఇండియా విమానం

న్యూఢిల్లీ: ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ-321 ఢిల్లీ- అమృత్‌సర్ విమానం.. పాకిస్థాన్ వైమానిక క్షేత్రంలోకి ప్రవేశించింది. దీంతో కొంత ఉద్రిక్త క్షణాలు నెలకొన్నాయి. అయితే పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత రెండు దేశాల మధ్య సరైన సంబంధాలు లేని విషయం తెలిసిందే. సోమవారం రాత్రి ఎయిర్ ఇండియాకు చెందిన విమానం కొన్ని సెకన్ల పాటు పాక్ గగనతలంలోకి ప్రవేశించినట్లు తెలిసింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపడుతున్నట్లు ఎయిర్ ఇండియా చెప్పింది. పాక్ వైమానిక క్షేత్రంలోకి ప్రవేశించిన విషయాన్ని పైలట్ గుర్తించాడని, పాకిస్థాన్ ఎయిర్ ట్రాఫిక్ అథారిటీ నుంచి పైలట్‌కు వార్నింగ్ మెసేజ్‌లు వచ్చినట్లు తెలిసింది. సోమవారం రాత్రి 9.18 నిమిషాలకు ఢిల్లీ నుంచి ఆ విమానం టేకాఫ్ తీసుకున్నది. అయితే అమృత్‌సర్‌లో 10.30 నిమిషాలకు ఆ విమానం ల్యాండ్ కావాలి. కానీ అనుకోకుండా ఆ విమానం పాక్ ఎయిర్‌స్పేస్‌లోకి ఎంటరైంది. ఆ సమయంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు శ్రీ గురు రామ్ దాస్ జీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మేనేజింగ్ అధికారి తెలిపారు. స్థానిక ఎయిర్ పోర్టు కంట్రోల్ రూమ్ ఆదేశాలతో ఆ విమానం ఢిల్లీకి తిరిగి వచ్చేసింది. మళ్లీ రెండు గంటల వ్యవధి తర్వాత టేకాఫ్ తీసుకుని ఆ రోజు రాత్రి 2.20 నిమిషాలకు అమృత్‌సర్ చేరుకున్నది. పాకిస్థాన్ ఎయిర్‌స్పేస్‌లో కనీసం రెండు కిలోమీటర్ల దూరం కూడా ఆ విమానం వెళ్లలేదని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ భూపేందర్ సింగ్ తెలిపారు.

## ఒట్టేసి వదిలేసినా కేసీఆర్ కంకణం కట్టుకొని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును సీఎం సహకారంతో కంప్లీట్ చేస్తామంటున్న ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, వీర్లపలి శంకర్.

కేపీ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం వల్ల ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వం ఎమ్మెల్యే లు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి లు.

ప్రాజెక్టు నిర్మాణానికి రైతులు సహకరించాలి. ప్రాజెక్టు కట్టానోళ్లు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు.

ప్రాజెక్టు నిర్మాణం కోసం 1510 ఎకరాల భూ సేకరణ.

షాద్ నగర్ నియోజకవర్గంలో 278.35 ఎకరాలు.

పరిగి నియోజకవర్గంలో 12 వందల పైచిలుకు ఎకరాలు సేకరణ.

త్వరలోనే భూ సర్వే తదుపరి నోటిఫికేషన్ విడుదల.

కేపీ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ స్థలం వద్ద ఇరు జిల్లాల అధికారులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, లోకల్ గైడ్ : కేపీ లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణంతో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరుగనివ్వం... ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ను నిర్మించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టు వదలని విక్రమార్కుడిలా అహర్నిశలు కృషి చేస్తున్నారని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లు అన్నారు. కుర్చీ వేసుకుని లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును కట్టి తీరుతానని శపథం చేసిన కేసీఆర్ ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని దుయ్యబట్టారు. బుధవారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె చంద్రారెడ్డి, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి నీటిపారుదల శాఖ అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, స్థానిక ప్రజా ప్రతినిధులుతో జిల్లెడు చౌదరి గూడెం మండలం పద్మారం గ్రామంలోని కె.పి లక్ష్మీదేవి పల్లి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణ స్థలానికి చేరుకొని స్థానిక రైతులతో సమావేశమయ్యారు. మేమిద్దరం కలిసి కేపీ లక్ష్మీ పల్లి ప్రాజెక్టు నిర్మించి షాద్ నగర్, పరిగి నియోజకవర్గాల్లో నీరు పారేవరకు నిద్రపోము అంటూ హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేపీ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రక్రియలో భాగంగా భూ సేకరణ కోసం రూ. 587 కోట్ల కోసం నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, వికారాబాద్ అదనపు కలెక్టర్ వెంకట చారి అదేవిధంగా పునరావాసం పునర్నిర్మాణం శాఖ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఇరిగేషన్ ఈఈ దయానంద్, ఆయా జిల్లాల ఎడి సర్వే అధికారులు, షాద్ నగర్ ఆర్ డి ఓ ఎన్ ఆర్ సరిత తదితర అధికారులతో పాటు స్థానిక రైతాంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు. రంగారెడ్డి వికారాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు స్థల పరిశీలన కోసం మొదటిసారి రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు ఈ సభలో ప్రాజెక్టు ముఖ్యమైన వివరాలను రైతాంగానికి ప్రజాప్రతినిధులకు ప్రజలకు వివరించారు. రిజర్వాయర్ నిర్మాణానికి 1510 ఎకరాల భూసేకరణ ఉంటుందని, కాలువలు ఇతర అవసరాల నిమిత్తం వాటికి వేరే భూమి అవసరం అవుతుందని తెలిపారు. 1510 ఎకరాల భూసేకరణలో షాద్ నగర్ నియోజకవర్గంలోని పద్మారం తదితర గ్రామాలలో 278.35 ఎకరాలు, పరిగి నియోజకవర్గంలోని సైదుపల్లిలో అత్యధికంగా 800 పైచిలుకు ఎకరాల భూమి అవసరం అవుతుందని అదేవిధంగా కుల్కచర్ల మండలంలోని అల్లాపూర్ వద్ద 83. 31 ఎకరాల భూమి అవసరం ఉంటుందని తెలిపారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కొంతమంది రైతుల త్యాగాలతో వేలాది మంది రైతాంగానికి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. భూ సేకరణ కు సహకరించిన ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం పరిహారం అందజేస్తుందని తెలిపారు.

### ఈ ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంతం శస్యశ్యామలం త్వరలోనే భూసేకరణ

ఎంతోకాలంగా ఈ ప్రాంత ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న కేపీ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రభుత్వం ఎట్టకేలకు నిధులు కేటాయించింది. భూసేకరణ కోసం అధికారుల రాకతో మొదటి అడుగు పడిందని సంతోషం వ్యక్తం చేశారు. కేపీ లక్ష్మీదేవి పల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతులను నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడారు. కుర్చీ వేసుకుని లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును కడతానని గొప్పలు చెప్పిన కేసీఆర్ ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ లు ఆరోపించారు. ఉత్తర తెలంగాణలో కాళేశ్వరం నిర్మించుకొని ఈ ప్రాంత ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీశారన్నారు. కరివేన ఉదండాపూర్ ద్వారా 6వ లిఫ్ట్ అయిన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం త్వరలోనే పూర్తి పనులు చేపట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం తామిద్దరం ఎమ్మెల్యేలం ఎంతో కష్టపడ్డామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా మంత్రులు, అదేవిధంగా ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులతో ఎన్నోసార్లు తాము ఈ ప్రాజెక్టు కోసం తిరగవలసి వచ్చిందన్నారు. పట్టు వదలకుండా పలు సందర్భాలలో విసిగించి మరి ఈ పనులు సాధించుకోవడం జరిగిందన్నారు. నీరు పారేవరకు ఇద్దరం ఎమ్మెల్యేలం నిద్రపోమన్నారు.

### కుర్చీ వేసుకొని ప్రాజెక్టు కడుతానన్న కేసీఆర్ పట్టలేకుండా పోయాడు.

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు కుర్చీ వేసుకొని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కడతాను అన్న కెసిఆర్ పత్రం లేకుండా పోయాడుని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. అయనకు తాగుడు తప్ప ఈ ప్రాంత అభివృద్ధి తెలియదని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘాటుగా విమర్శించారు. కేపీ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని ఉద్దేశపూర్వకంగానే కెసిఆర్ ఆనాడు పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేశారని గుర్తు చేశారు. లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు తో భూములు ఒక్క ఎకరా కూడా పోవడం లేదని పద్మారం దాని పరిసర గ్రామాల భూములు పోతున్నాయన్నారు. ఉన్నతాధికారుల సూచనలను పట్టించుకోకుండా ఏకచిత్రాధిపత్యంతో ఎమ్మెల్యేల, మంత్రుల మాటలు వినకుండా ఫామ్ హౌస్ కు పరిమితమై ఉత్తర తెలంగాణ అభివృద్ధి కోసం కాలేశ్వరం చేపట్టారని అన్నారు. ప్రాణహిత చేవెళ్లను రద్దుచేసి కాలేశ్వరానికి నిధులు మళ్లించి ఈ ప్రాంతానికి తీరని ఘోష మిగిల్చారని కెసిఆర్ చేసిన అన్యాయంపై రైతాంగం ప్రశ్నించాలని అన్నారు.



### రెచ్చగొడితే ఎవరు రెచ్చిపోవద్దు

కొందరు బిఆర్ఎస్ నాయకులు ప్రాజెక్టు నిర్మాణానికి అడుగులు ముందుకు పడుతుంటే ఓర్వలేకపోతున్నారని అప్పుడే గ్రామాలలో రైతులను రెచ్చగొట్టే పనులు పెట్టుకున్నారని వారి మాటలను రైతాంగం పట్టించుకోవద్దని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లేడు చౌదరి గూడా మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ చంద్రశేఖర్, కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సీనియర్ నేతలు దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, చలివేంద్రం పల్లి రాజు, పద్మారం వెంకటేష్, లక్ష్మీకాంత్ రెడ్డి, షాద్ నగర్ నాయకులు రఘునాయక్, తిరుపతి రెడ్డి, శ్రీను నాయక్, బాదేపల్లి సిద్ధార్థ, బాలరాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, సుదర్శన్ గౌడ్, అశోక్, పిట్టల రజిత, ఆయా గ్రామాల ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

గురువారం - 25 - జూన్ - 2026

# భారత్‌లో 'వాటర్ పాజిటివ్'గా అమెజాన్





కృత్రిమ మేధస్సు విస్తరణతో ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్ల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో వాటి నీటి వినియోగంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అమెజాన్ భారత్‌లో నీటి సంరక్షణ రంగంలో కీలక మైలురాయిని చేరుకున్నట్లు ప్రకటించింది. కంపెనీ భారత కార్యకలాపాలు 2026లో "వాటర్ పాజిటివ్" హోదాను సాధించాయని తెలిపింది. అంటే డేటా సెంటర్లు, కార్పొరేట్ కార్యాలయాలు, గిడ్డంగులు కలిపి వినియోగించే నీటి కంటే ఎక్కువ పరిమాణాన్ని వివిధ పునరుద్ధరణ కార్యక్రమాల ద్వారా సమాజానికి తిరిగి అందిస్తున్నట్లు అర్థం. అమెజాన్ తన కేంద్రాల్లో నీటి వినియోగాన్ని తగ్గించడం, వాటర్‌షెడ్ పునరుద్ధరణ, సమర్థవంతమైన నీటిపారుదల ప్రాజెక్టులు, సరస్సుల పునరుద్ధరణ వంటి చర్యల వల్ల ఈ లక్ష్యాన్ని ముందుగా నిర్ణయించిన గడువుకంటే ఏడాది ముందే చేరుకుంది.

బెంగళూరు, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా ఏటా సుమారు 32.5 కోట్ల లీటర్ల నీటిని ఆదా చేసే కార్యక్రమాలను కూడా సంస్థ అమలు చేస్తోంది. ఏఐ సేవల విస్తరణతో డేటా సెంటర్ల విద్యుత్, నీటి అవసరాలు పెరుగుతున్నాయని పర్యావరణ సంస్థలు, వాటాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి దిగ్గజాలు తమ పర్యావరణ ప్రభావాన్ని తగ్గించే చర్యలను వేగవంతం చేస్తున్నాయి. అమెజాన్ ఇప్పటికే 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా తన డేటా సెంటర్ కార్యకలాపాలను వాటర్ పాజిటివ్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌లోని తమ డేటా సెంటర్లలో శీతలీకరణ కోసం నీటిని ఉపయోగించడం లేదని సంస్థ స్పష్టం చేసింది. భారత్‌లో నీటి సంక్షోభం మరింత తీవ్రంగా మారుతున్న తరుణంలో ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రపంచ జనాభాలో దాదాపు 18 శాతం మంది భారతదేశంలో నివసిస్తున్నప్పటికీ, ప్రపంచ మంచినీటి వనరుల్లో దేశం వాటా కేవలం 4 శాతమే. ఇటీవల బలహీన రుతుపవనాలు, ఎల్‌నినో ప్రభావంతో మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో నీటి కొరత తీవ్రమైంది. ముంబై వంటి మహానగరాల్లో కూడా నిల్వలు ఆందోళనకర స్థాయికి పడిపోయాయి. ఇదిలా ఉండగా, అమెజాన్ 2030 నాటికి భారత్‌లో 35 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాలని యోచిస్తోంది. ఇందులో క్లౌడ్ విభాగమైన అమెజాన్ వెబ్ సర్వీసెస్ మహారాష్ట్రలోనే సుమారు 8.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనుంది. మైక్రోసాఫ్ట్, గూగుల్ కూడా భారత డేటా సెంటర్ రంగంలో భారీ పెట్టుబడులను ప్రకటించడంతో దేశంలో డిజిటల్ మౌలిక వసతుల విస్తరణ మరింత వేగం పుంజుకుంటోంది.

# భారత్‌కు సొంత 'డీప్‌సీక్' ఉండాలి

## అప్పుడే కొత్త తరం టెక్నాలజీపై పట్టు సాధించవచ్చు అంతర్జాతీయంగా పోటీపడొచ్చు అమెరికా, చైనా ఏఐ మోడల్స్‌పై ఆధారపడితే రిస్క్ లు తప్పవు బెర్న్‌స్టైన్ నివేదిక





న్యూఢిల్లీ: కొత్త తరం టెక్నాలజీపై పట్టు సాధించాలన్నా, అంతర్జాతీయంగా పోటీపడాలన్న భారత్ తనకంటూ సొంతంగా 'డీప్‌సీక్'లాంటి ఏఐ మోడల్‌ని తయారు చేసుకుని తీరాలని బ్రోకరేజ్ దిగ్గజం బెర్న్‌స్టైన్ ఒక నివేదికలో స్పష్టం చేసింది. అలా జరగని పక్షంలో అమెరికా లేదా చైనాకు చెందిన ఏఐ మోడల్స్‌పై ఆధారపడాల్సి ఉంటుందని పేర్కొంది. అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో ఇలా మరో దేశంపై ఆధారపడటం వల్ల రిస్క్ లు తప్పవని హెచ్చరించింది. లేటెస్ట్ ఏఐ మోడల్స్ అందరికీ అందకుండా అమెరికా ఇటీవల ఆంక్షలు విధించడమనేది గ్లోబల్‌గా ఏఐ రేసులో కీలక మలుపని అభివర్ణించింది. అధునాతన లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్‌ని (ఎల్ఎల్ఎం) దేశాలు.. వ్యాపారపరమైన లాభాలు తెచ్చిపెట్టే సాఫ్ట్‌వేర్‌గా కాకుండా వ్యూహాత్మక అసెట్స్‌గా పరిగణిస్తుండటాన్ని ఇది సూచిస్తోందని కూడా నివేదిక వివరించింది. ఈ నేపథ్యంలో భారత్ విదేశీ ఏఐ మోడల్స్‌పై ఆధారపడుతూ, కేవలం అప్లికేషన్ డెవలప్‌మెంట్‌పైనే దృష్టి పెట్టే పక్షంలో భవిష్యత్ తరపు టెక్నాలజీపై నియంత్రణ కోల్పోయే ముప్పు తలెత్తుతుందని బెర్న్‌స్టైన్ పేర్కొంది. 'వేరే వాళ్ల దగ్గరనుంచి అప్పుగా తీసుకున్న మోడల్స్ ఆధారంగా భారత్ తన ఏఐ భవిష్యత్తును తీర్చిదిద్దుకోలేదు. విదేశీ ఎల్ఎల్ఎంల ఆధారంగా అప్లికేషన్లను తయారు చేసేటువంటి ప్రస్తుత వ్యూహం వల్ల భౌగోళిక రాజకీయపరమైన రిస్క్ లను ఎదుర్కొనాల్సి వస్తుంది' అని స్పష్టం చేసింది.

### ఏఐ.. కొత్త తరం ఫైటర్ జెట్..

కృత్రిమ మేధ మోడల్స్‌ని మిలిటరీ అసెట్స్‌గా బెర్న్‌స్టైన్ అభివర్ణించింది. సెమీకండక్టర్ పరికరాలు, గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్ల (జీపీయూ) నుంచి వినూత్న ఏఐ మోడల్స్ వరకు అధునాతన సాంకేతికతలపై ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు ఆంక్షలు విధిస్తున్న నేపథ్యంలో 'ఏఐ అనేది కొత్త తరం ఫైటర్ జెట్'లాంటిదని పేర్కొంది. ఫౌండేషనల్ మోడల్స్‌ని వివిధ దేశాలు కేవలం సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులుగా కాకుండా వ్యూహాత్మక వనరులుగా పరిగణిస్తున్నాయని వివరించింది. దేశ భద్రత, ఇతర దేశాలపై ఆర్థికంగా పైచేయి సాధించే కోణంలో వాటిని కాపాడుకోవడంపై దృష్టి పెడుతున్నాయని నివేదిక తెలిపింది.

# నవతరానికి మోహం మొత్తిందా?

## ఏఐపై జెన్-జీలో అపనమ్మకం ఉద్యోగాలు, పర్యావరణ నష్టాలపై ఆందోళన వెల్లడించిన అధ్యయనాలు!




కొత్త వింత... పాత రోత అంటారు. కానీ... ఈ తరానికి కొత్త కూడా రోతగానే అనిపిస్తున్నట్లు ఉంది! ఎందుకంటారా? నాలుగైదేళ్లు కూడాకాకముందే ఏఐపై వారికి మోహం మొత్తింది! అమెరికా, యూరప్, ఆసియా.. ఇలా ప్రపంచం మొత్తమ్మీద... ఏఐని నమ్మని వాళ్లు, వద్దని అనుకుంటున్న వాళ్లు... తిరస్కరిస్తున్న వారి సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోంది! 2020ల మొదట్లో చిన్న చిన్న చాట్‌బోట్లు, సిఫారసు వ్యవస్థలతో మొదలైన ఏఐ ఆటోమేషన్ 2023లో చాట్‌జీపీటీ రాకతో రాకెట్ స్పీడ్ అందుకుంది. ఇమేజీలు సృష్టించడం మొదలుకొని సినిమాలు తీసేంతవరకూ అనేకానేక ఏజెంటిక ఏఐల రాకతో అన్ని రంగాల్లోనూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం పడింది. ఆంథ్రోపిక్ క్లాడ్‌తోపాటు మరికొన్ని అత్యాధునిక ఏఐ వ్యవస్థలు నెమ్మదిగా సాఫ్ట్‌వేర్ కోడింగ్ చేయడం, తన తప్పులు తానే సరి చేసుకోవడం.. వంటి పరిణామాలతో ప్రపంచవ్యాప్తంగా ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న ఆందోళన కూడా మొదలైంది. అంతేకాకుండా డేటా సెంటర్లతో పర్యావరణానికి జరిగే నష్టంపై అవగాహన కూడా పెరిగింది. ఇదే సమయంలో వివిధ దేశాలు ఏఐ టెక్నాలజీకి ముకుతాడు వేసేందుకు, నియంత్రణ వ్యవస్థలను తీసుకొచ్చే ప్రయత్నాలూ మొదలుపెట్టాయి. తాజాగా జరిపిన కొన్ని అధ్యయనాల ప్రకారం యువతలో మరీ ముఖ్యంగా జెన్--జీలో ఏఐపై విముఖత పెరుగుతోంది. అమెరికాలో 'ప్యూ రీసెర్చ్', యూరప్‌లో 'స్టాన్‌ఫర్డ్ ఏఐ ఇండెక్స్ -- 2026'లు జరిపిన అధ్యయనాలు జెన్--జీలో ఏఐ పట్ల పెరుగుతున్న అభద్రత భావానికి అద్దం పడుతున్నాయి.

### అంకెలు చెప్పే విషయం...

అమెరికాలోని ప్యూ రీసెర్చ్ ఇటీవలే "అమెరికన్స్ అండ్ ఏఐ 2026: ఛాట్‌బోట్స్, స్మార్ట్ డివైజెస్ అండ్ వ్యూస్ ఆన్ ఇంపాక్ట్'పేరుతో ఒక అధ్యయనం నిర్వహించింది. వారం రోజుల క్రితం విడుదలైన అధ్యయన ఫలితాల ప్రకారం కేవలం 16 శాతం మంది (అధ్యయనంలో పాల్గొన్న 5119 మందిలో) మాత్రమే ఏఐ సమాజంపై సానుకూల ప్రభావం చూపగలదన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అదే సమయంలో ఈ టెక్నాలజీతో సమాజానికి నష్టమే అని అభిప్రాయపడ్డవారు 40 శాతం వరకూ ఉంది. ఇదే అభిప్రాయంతో 48 శాతం జెన్--జీ సభ్యులు ఏకీభవిస్తూండటం గమనార్హం. అలాగని ఎవరూ ఈ టెక్నాలజీని వాడటం లేదా అంటే 49 శాతం మంది చాట్‌జీపీటీ వంటివి వాడుతున్నట్లు స్పష్టమైంది. జెన్--జీలో ఇది 66 శాతం. రెండేళ్ల క్రితం వాడకందార్లు కేవలం 33 శాతం మంది మాత్రమే. ఏఐపై వ్యతిరేకత వయసుతోపాటు కొంత తక్కువ అవుతూండటం ఇంకో ఆసక్తికర అంశం. అమెరికా మాత్రమే కాదు.. యూరప్, భారత్‌సహా ఆసియా దేశాల్లోనూ ఏఐ వాడకమైతే పెరుగుతోంది కానీ.. అందుకు తగ్గట్టుగానే అపనమ్మకం కూడా ఎక్కువ అవుతోందన్నమాట. దీనికీ కారణాలు లేకపోలేదు. కంపెనీ యాజమాన్యాలు ఏఐ వాడకంపై ఎక్కువ ఆసక్తి చూపుతూండగా ఉద్యోగులు భయం, భయంగా ఆ టెక్నాలజీని అందిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. మైక్రోసాఫ్ట్, ఒరాకిల్ వంటి దిగ్గజ కంపెనీలు వందల కోట్ల పెట్టుబడులు గుమ్మరిస్తూండటంతో ఏఐ కొత్త పుంతలు తొక్కుతున్న మాట వాస్తవమైనప్పటికీ జెన్--జీలో వ్యక్తమవుతున్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుంటే ఇది ఎంత కాలం కొనసాగుతుందన్నది ప్రశ్నగా మారింది. యూరప్‌లోనూ ఇదే తరహా ధోరణి కనిపిస్తోంది. ఏఐ వ్యవస్థలపై నియంత్రణ అవసరమన్న వాదనతోపాటు ఏఐ కంపెనీలపై విశ్వాసం సడలుతున్నట్లు స్టాన్‌ఫర్డ్ ఏఐ ఇండెక్స్ 2026 స్పష్టం చేస్తోంది. జర్మనీ, ఫ్రాన్స్‌లలో ఏఐతో ఉద్యోగాలకు నష్టమన్న ఆందోళన ఎక్కువగా కనిపిస్తూండగా యూకేలో వాడకం బాగా పెరుగుతున్నా ఏఐ వ్యవస్థలపై నమ్మకం అతితక్కువ స్థాయిలోఉంది.

### మానవ సృజనకు పాతర...

ఏఐ మానవ సృజనకు పాతరేస్తోందని, ఆటోమేషన్ కారణంగా మనిషి ఆలోచించడం మానేస్తాడని జెన్--జీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. డేటా సెంటర్లతో పర్యావరణానికి జరిగే నష్టంపై కూడా జెన్--జీలో పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తమవుతోంది.

# టెకీలు.. ఏఐ వాడితే సేఫ్.. లేకుంటే లేఆఫ్!




కృత్రిమ మేధస్సు కార్యాలయాల్లో కేవలం ఉత్పాదకతను పెంచే సాధనంగా మాత్రమే కాకుండా, ఉద్యోగ భద్రతను ప్రభావితం చేసే కీలక నైపుణ్యంగా మారుతున్నట్లు తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. అమెరికాకు చెందిన ప్రముఖ పరిశోధనా సంస్థ గాలప్ నిర్వహించిన సర్వే ప్రకారం, ఏఐ సాధనాలను క్రమం తప్పకుండా ఉపయోగించే టెక్నాలజీ ఉద్యోగులు తమ ఉద్యోగాలను నిలబెట్టుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు వెల్లడైంది.

### మూడు రెట్లు అధిక ముప్పు

గత ఫిబ్రవరిలో 23 వేల మందికి పైగా అమెరికన్ ఉద్యోగులపై నిర్వహించిన అధ్యయనంలో, ఇటీవల ఉద్యోగాలు కోల్పోయిన 660 మంది అభిప్రాయాలను కూడా పరిశీలించారు. ఈ విశ్లేషణ ప్రకారం.. కనీసం నెలకు ఒకసారి అయినా ఏఐ టూల్స్ ఉపయోగించే టెక్ ఉద్యోగులకు లేఆఫ్ అయ్యే అంచనా ప్రమాదం 6 శాతం మాత్రమే ఉండగా, ఏఐని అరుదుగా ఉపయోగించే లేదా పూర్తిగా దూరంగా ఉంచే ఉద్యోగుల్లో అది 18 శాతానికి చేరింది. అంటే ఏఐ వినియోగం లేని టెకీలకు ఉద్యోగం కోల్పోయే ప్రమాదం దాదాపు మూడు రెట్లు అధికంగా ఉందని గాలప్ పేర్కొంది. అధ్యయనం ప్రకారం.. కంపెనీలు ఇప్పుడు నియామకాల సమయంలో కేవలం డిగ్రీలు, అనుభవం మాత్రమే కాకుండా ఏఐ అక్షరాస్యత , ఆటోమేషన్ టూల్స్‌పై అవగాహన, ప్రాంప్ట్ ఇంజినీరింగ్ వంటి నైపుణ్యాలను కూడా పరిశీలిస్తున్నాయి. సంస్థల్లో పునర్వ్యవస్థీకరణ లేదా ఖర్చు తగ్గింపు చర్యల సమయంలో కూడా ఏఐ సామర్థ్యం ఉన్న ఉద్యోగులకు ప్రాధాన్యం లభించే అవకాశాలు పెరుగుతున్నాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఉద్యోగాలు కోల్పోయిన వారిలో కేవలం 1 శాతం మంది మాత్రమే తమ ఉద్యోగ నష్టానికి ఏఐ ప్రత్యక్ష కారణమని భావించారు. ఎక్కువ మంది ఆర్థిక పరిస్థితులు, పునర్వ్యవస్థీకరణలు, వ్యయ నియంత్రణ చర్యలను కారణాలుగా పేర్కొన్నారు. అయితే సంస్థల నిర్ణయ ప్రక్రియలో ఏఐ నైపుణ్యం పరోక్ష ప్రభావం చూపుతున్నట్లు గాలప్ శాస్త్రవేత్త జిమ్ హార్టర్ అభిప్రాయపడ్డారు.

### సగం మంది వాడేస్తున్నారు..

ఇదిలా ఉండగా, అమెరికాలో కార్యాలయాల్లో ఏఐ వినియోగం వేగంగా పెరుగుతోంది. 2023లో 21 శాతం మంది ఉద్యోగులు మాత్రమే ఏఐ ఉపయోగిస్తున్నట్లు చెప్పగా, 2026 నాటికి ఆ సంఖ్య 50 శాతానికి చేరుకుంది. రోజువారీగా ఏఐ ఉపయోగించే ఉద్యోగుల వాటా కూడా నిరంతరం పెరుగుతోంది. ముఖ్యంగా టెక్నాలజీ, ఫైనాన్స్, ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగాల్లో ఈ వినియోగం అత్యధికంగా నమోదైంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, భవిష్యత్తులో ఏఐ పూర్తిగా ఉద్యోగాలను భర్తీ చేస్తుందా లేదా అన్నది ఇంకా స్పష్టంగా లేకపోయినా, ఏఐతో కలిసి పనిచేయగల సామర్థ్యం మాత్రం ఉద్యోగ మార్కెట్లో కీలక అర్హతగా మారుతోంది. ఒకప్పుడు కంప్యూటర్ పరిజ్ఞానం ఎలా తప్పనిసరి నైపుణ్యంగా మారిందో, ఇప్పుడు ఏఐ వినియోగ సామర్థ్యం కూడా అదే దిశగా పయనిస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

# కేకేఆర్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా?







టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా వచ్చే ఏడాది ఐపీఎల్‌లో కేకేఆర్ కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఐపీఎల్ 2026 సీజన్‌లో కెప్టెన్‌గా, ఆటగాడిగా దారుణ ప్రదర్శన కనబరిచిన పాండ్యాను ముంబై ఇండియన్స్ రిలీజ్ చేయనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే కేకేఆర్ యాజమాన్యం ఇప్పటికే హార్దిక్ పాండ్యా ట్రేడింగ్ విషయమై ముంబై యాజమాన్యంతో చాలాసార్లు చర్చించినట్లు తెలుస్తోంది. ఒకవేళ హార్దిక్ పాండ్యా నగదు ఒప్పందం లేదా ఆటగాళ్ల మార్పిడి ద్వారా కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు వెళ్తే, అతనికి ఆ జట్టు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. ప్రస్తుతం కేకేఆర్ జట్టుకు రింకూ సింగ్ సరైన నాయకత్వ ప్రత్యామ్నాయంగా కనిపించడం లేదు. మరోవైపు పాండ్యాను సొంతం చేసుకునేందుకు రాజస్తాన్ రాయల్స్ కూడా ముంబై ఇండియన్స్‌కు ట్రేడింగ్ ప్రతిపాదన పంపినట్లు సమాచారం. అందులో టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, హార్దిక్ పాండ్యా మధ్య ఆటగాళ్ల మార్పిడి జరిగే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ చర్చలు ఎంతవరకు ముందుకు సాగాయనే దానిపై స్పష్టత లేదు. రాజస్థాన్ రాయల్స్ మాత్రం ప్రస్తుత కెప్టెన్ రియాన్ పరాగ్‌ను దీర్ఘకాలిక కెప్టెన్‌గా కొనసాగించాలని భావిస్తోంది. అందువల్ల రాజస్థాన్ రాయల్స్‌కు పాండ్యా కెప్టెన్‌గా వ్యవహరించడం కష్టమే. ఈ సమీకరణాల దృష్ట్యా హార్దిక్ పాండ్యాకు రాజస్థాన్ రాయల్స్ కంటే కోల్కతా నైట్ రైడర్స్ జట్టులోకి వెళ్లడమే అత్యుత్తమ ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం ఆటగాడు నేరుగా వేరే జట్టుతో చర్చలు జరపకూడదు. కేవలం ఫ్రాంచైజీల మధ్య సంప్రదింపులు జరగాలి. అయితే ఆటగాడి అంగీకారం లేకుండా ట్రేడింగ్ సాధ్యం కాదు. ఒకవేళ ఆటగాడు నిరాకరిస్తే అతడిని వేలంలోకి వదలాల్సి ఉంటుంది. ఒకవేళ కేకేఆర్‌లోకి పాండ్యా వస్తే మాత్రం రహానే కెప్టెన్సీ వదులుకోవాల్సి ఉంటుంది.

కేకేఆర్ కూడా రహానే తమ తాత్కాలిక కెప్టెన్ మాత్రమే అని పలు సందర్భాల్లో చెప్పుకొచ్చింది. ఐపీఎల్ 2026 సీజన్ చివర్లో వెన్నునొప్పికి గురైన పాండ్యా అప్పటి నుంచి బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ శిబిరంలో చికిత్స పొందుతున్నాడు. మొదట గాయం నుంచి కోలుకుని ఫిట్‌నెస్ సాధించిన పాండ్యాను బీసీసీఐ తొలుత ఇంగ్లండ్ సిరీస్‌కు ఎంపిక చేసింది. అయితే తొడ కండరాల గాయం తిరగబెట్టడంతో పాండ్యా ఇంగ్లండ్ సిరీస్‌కు దూరమైనట్లు బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. అతడి స్థానంలో నితీశ్‌కుమార్ రెడ్డిని ఎంపిక చేయగా, అతడు కూడా గాయపడడంతో లంకలో జరిగిన ట్రై సిరీస్‌లో ఇండియా-ఏ తరఫున అదరగొట్టిన సూర్యాన్ష్ హెగ్డెను ఎంపిక చేసింది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\